# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
బుధవారం 14, మే 2025 | 16 పేజీలు




## పదవతరగతి సిబిఎస్సి ఫలితాల్లో

# పారమిత విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: సెంట్రల్ బోర్డు సి.బి.ఎస్.సి. విడుదల చేసిన పదవ తరగతి సిబిఎస్సి వార్షిక ఫలితాల్లో కరీంనగర్ నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల, పారమిత వరల్డ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాలలో 500 మొత్తం మార్కులకు గాను 488 మార్కులతో ఆకుల శ్రీరామ చంద్ర ,487రూపనిగమ మనోజ్ఞ ,481 స్ఫూర్తి, 480 మార్కులతో బి.వర్షిణి అత్యధిక ప్రతిభను సాధించారు.ఈ ఫలితాల్లో 62 మంది విద్యార్థులు 90 శాతం పైన మార్కులు సాధిం చగా,80 నుండి 100 శాతం సాధించిన విద్యార్థులు 160 మంది ఉన్నారు.

వివరాలు 2లో..

# హోంగార్డుల బదిలీల కోసం దర్బార్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న హోంగార్డుల బదిలీల్లో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారని వార్త వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే.. రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత జిల్లాల పునర్విభజన సమయంలో జిల్లాల వారీగా హోంగార్డులను కేటాయించారు.కరీంనగర్ నుండి కొత్తగా ఏర్పడిన జిల్లాలకు బదిలీపై వెళ్లిన హోంగార్డులకు గత 9 సంవత్సరాలుగా బదిలీలు జరగలేదని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.

వార్త ఎఫెక్ట్

వివరాలు 2లో..







# నేడు ప్రపంచ సుందరీమణులతో ఓరుగల్లు...

**మైమరిపించేలా వరంగల్ అందాలు..**

**తిలకించేందుకు ప్రపంచ సుందరీమణుల రాక..**

**విశ్వవ్యాప్తం కానున్న వరంగల్ జిల్లా ఖ్యాతి..**

**నేడు వరంగల్, ములుగు జిల్లాలో పర్యటన**

**కలెక్టర్ల ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు..**

**వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ప్రజలు..**

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త, మే 13. ఒరుగల్లు అంటేనే తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు.. చరిత్రకు నిలువెత్తు నిదర్శనం.. భవ్య దివ్య నవ్య నగరంగా పేరు గాంచింది. అంతేకాకుండా కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరం.. రమణీయ శిల్ప సౌందర్యం.. అద్భుతమై ఆలయాలు..అలరించే రాజస కట్టడాలు వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆలయం..ఒకటి కాదు రెండూ కాదూ.. వేయి స్తంభాలతో కొలువైన కోవెల నగరం.. త్రినగరిలో.. కొలువైన త్రికూటాలయం.. వరంగల్ నగరానికి వన్నె తెచ్చిన కట్టడాలు అనేకం.. కాకతీయ రాజుల కట్టడాలు.. నేటికీ ఆనాటి చరిత్రకు నిలువెత్తు నిలబడి ఉన్న సాక్ష్యాలు.. వరంగల్ కోట కాకతీయ సామ్రాజ్య కాలంలో ఒక ఐతిహాసిక దుర్గం.. కాకతీయులు అద్భుతంగా నిర్మించారు. వరంగల్ కోటలోని కీర్తి తోరణాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర చిహ్నంగా ఎంచుకుంది.. తద్వారా తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును ప్రపంచవ్యాప్తంగా చాటుతోం ది.. దీంతోపాటు రామప్ప ఆలయం కాకతీయ రాజవంశం ఆధ్వర్యంలో 13వ శతాబ్దంలో అద్భుతంగా నిర్మించారు. ఈ ఆలయాన్ని కాకతీయ రాజు గణపతి దేవుని సైన్యాధ్యక్షుడైన రేచర్ల రుద్రుడు నిర్మించారు. శిల్పి రామప్ప పేరు మీదుగా ఈ ఆలయాన్ని పిలుస్తారు. ఇది ఒక అరుదైన ప్రత్యేకత. ఇంతటి ప్రఖ్యాతులు సాధించిన ఆలయాలు.. పర్యాటకంగా పేరుగాంచిన ప్రాంతాల ను తనివీ తీరా పరిశీలించేందుకు ప్రపంచ సుందరీమణులు తరలిరావడం వరంగల్ గొప్ప తనం ఇట్టే తెలుస్తోంది.. ప్రపంచ సుందరీమణులు (మిస్ వరల్డ్2025 పోటీదారులు) బుధవారం వరంగల్ జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ లోని పలు దర్శనీయ ప్రాంతాలను సందర్శించనున్నారు. ఇందులో భాగంగానే వరంగల్ నగర వారసత్వాన్ని, సాంస్కృతిక సంపదను ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ఇందుకోసం పర్యాటక శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది. బుధవారం తొలుత 35 మందితో కూడిన అందాల భామల బృందం వేయిస్తంభాల ఆలయ నిర్మాణం, శిల్ప వైభవాన్ని, వరంగల్ కోటలో కాకతీయుల కీర్తి తోరణంతో పాటు శిల్పసంపదను పరిశీలిస్తుంది. కాగా, 22 మంది అందగత్తెలతో కూడిన మరో బృందం హైదరాబాద్ నుంచి నేరుగా ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి చేరుకుని... అక్కడి శిల్ప సౌందర్యాన్ని పరిశీలిస్తారు. పేరిణి నృత్య ప్రదర్శనను తిలకిస్తారు. రాత్రి హరిత హోటల్‌లో డిన్నర్ పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు. ఆయా జిల్లాల కలెక్టర్లు అందాల భామల పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. వారికి ఎక్కడా ఏలాంటి ఇబ్బందిరాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భద్రత ఏర్పాట్లు చేపడుతున్నారు. ప్రభుత్వం వీరి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. మిస్ వరల్డ్ పోటీల నేపథ్యంలో ప్రతి అంశంలోనూ తెలంగాణ ఖ్యాతి ప్రతిబింబించేలా అధికారుల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. 'తెలంగాణ జరూర్ ఆనా'అనే థీమ్ తో ప్రభుత్వం అందాల భామలు ప్రాచీన ఆలయాలు.. పర్యాటక ప్రాంతాల అందాలు తిలకించేలా ప్రణాళిక రచించింది. తద్వారా వరంగల్ ఖ్యాతి ప్రపంచానికి పరిచయం చేయనున్నారు.

## చారిత్రాత్మక ఆలయం.. వేయి స్తంభాల గుడి..

వరంగల్‌లోని వేయి స్తంభాల గుడి, రుద్రేశ్వర స్వామి ఆలయం అని కూడా పిలువబడే ఈ చారిత్రాత్మక హిందూ దేవాలయం. తెలంగాణ రాష్ట్రంలోని హన్మకొండలో ఉంది. ఈ ఆలయం కాకతీయ వంశ రాజుల కళా నైపుణ్యానికి, శిల్పకళా చాతుర్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ ఆలయం శివుడు, విష్ణువు, సూర్యునికి అంకితం చేయబడింది. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితాలో చేర్చబడింది. ఈ ఆలయం..ఈ గుడి క్రీ.శ. 1163లో కాకతీయ రాజు రుద్రదేవుని ఆదేశాల మేరకు నిర్మించారు. ఈ ఆలయం చాళుక్య శైలిలో నిర్మించబడింది. అయితే కాకతీయుల శిల్పకళా వైభవం దీనిలో స్పష్టంగా కనిపిస్తుంది. నక్షత్రాకార పీఠంపై నిర్మితమైన ఈ త్రికూటాలయం అద్భుతమైన వాస్తుకళను ప్రదర్శిస్తుంది. ఆలయం కళ్యాణ మంటపం.. ప్రధాన ఆలయంతో కలిపి సుమారు వేయి స్తంభాలతో నిర్మించడంతో దీనికి "వేయి స్తంభాల గుడి" అనే పేరు వచ్చింది.2005-2006లో భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో కళ్యాణ మంటపం కొన్ని స్తంభాల పునర్నిర్మాణం జరిగింది. 2024లో 17 సంవత్సరాల తర్వాత కళ్యాణ మంటపం సందర్శకుల కోసం తిరిగి తెరిచారు. వేయి స్తంభాల గుడి కాకతీయ సామ్రాజ్య కళా వైభవానికి, శిల్పకళా నైపుణ్యానికి, ఇంజినీరింగ్ చాతుర్యానికి నిలువెత్తు సాక్ష ్యంగా నిలిచింది. ఈ ఆలయం తెలంగాణ సాంస్కృతిక వారసత్వంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను, చరిత్ర పరిశోధకులను ఆకర్షిస్తోంది.

## కాకతీయుల వైభవానికి నిదర్శనం.. వరంగల్ కోట..

వరంగల్ కోట కాకతీయ సామ్రాజ్యం కాలంలో నిర్మితమైన ఒక ఐతిహాసిక దుర్గం. ఈ కోట క్రీ.శ. 8వ శతాబ్దం నుండి 13వ శతాబ్దం వరకు విస్తరించిన చరిత్రను కలిగి ఉంది. కాకతీయులు (క్రీ.శ. 7501323) ఈ కోటను నిర్మించి, తమ రాజధానిగా చేసుకున్నారు. కాకతీయులు తమ పరిపాలనలో ఈ కోటను దుర్భేద్యంగా, అద్భుత నిర్మాణాలతో తీర్చిదిద్దారు. కోటలోని మూడు వృత్తాకార పొరలు, నాలుగు భారీ రాతి ద్వారాలు (కీర్తి తోరణాలు), స్వయంభూ శివాలయం వంటివి కాకతీయుల నిర్మాణ వైభవానికి నిదర్శనం.. కాకతీయ రాజు ప్రోల రాజు ఈ కోట నిర్మాణానికి పునాది వేశారని ప్రజలు నమ్ముతారు. గణపతి దేవుడు, రుద్రమ దేవి, ప్రతాపరుద్రుడు వంటి రాజులు ఈ కోటను మరింత బలోపేతం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ కోటను ఒక ముఖ్యమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వ స్థలంగా గుర్తించి, దాని పరిరక్షణ.. పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. కాకతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించేందుకు కాకతీయ వైభవ సప్తాహం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది.వరంగల్ కోటలోని కాకతీయ కళా తోరణం (కీర్తి తోరణం) తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంగా గుర్తింపు పొందింది. ఈ తోరణం కాకతీయుల నిర్మాణ కళాత్మకతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. తద్వారా తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును ప్రపంచవ్యాప్తంగా చాటుతోంది.

## రామప్ప ఆలయం విశిష్టత..

ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం పలంపేట గ్రామంలో రామప్ప ఆలయం ఉంది. ఈ ఆలయం కాకతీయ రాజవంశం ఆధ్వర్యంలో 13వ శతాబ్దంలో నిర్మించారు. ఈ ఆలయాన్ని కాకతీయ రాజు గణపతి దేవుని సైన్యాధ్యక్షుడైన రేచర్ల రుద్రుడు నిర్మించారు. శిల్పి రామప్ప పేరు మీదుగా ఈ ఆలయాన్ని పిలుస్తారు. ఇది ఒక అరుదైన ప్రత్యేకత. ఈ ఆలయం రామలింగేశ్వర దేవాలయం అని కూడా పిలుస్తారు. శివునికి అంకితం చేయబడింది. రామప్ప ఆలయం కాకతీయ శైలిలో నిర్మించారు. ఇది ఎత్తైన నక్షత్ర ఆకారపు పీఠంపై తూర్పు దిశాభిముఖంగా నిర్మితమై ఉంది. జులై 25, 2021న, రామప్ప ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తింపు పొందింది. ఈ గుర్తింపు కోసం 255 కట్టడాలు పోటీపడగా, 17 దేశాల ప్రతినిధులు రామప్పకు అనుకూలంగా ఓటు వేశారు. యునెస్కో వారసత్వ హోదా సాధించింది. ఆలయం కాకతీయ శిల్పకళా వైభవానికి చిహ్నంగా నిలుస్తుంది. దీని నిర్మాణ సాంకేతికత సౌందర్యం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని ఓ సందర్భంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇంతటి అద్భుతమైన ఆలయాలు,, పర్యాటక ప్రాంతాల అందాలను తిలకించేందుకు ప్రపంచ అందాల భామలు తరలిరావడం చరిత్రలో కొత్త అధ్యాయనానికి నాంది పలుకుతోంది. వరంగల్ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా మారుమ్రోగడం జిల్లా ప్రజల అదృష్టంగా చెప్పవచ్చు. వీటన్నంటినీ తిలకించే అందాల భామలు మంత్రముగ్ధులు కావడం మాత్రం నిజం.. ప్రపంచసుందరీమణుల పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా అధికారులు సకల ఏర్పాట్లు చేస్తుంటే.. జిల్లా ప్రజానీకం మాత్రం అందాల భామలను చేసేందుకు వేయి కళ్లతో నిరీక్షిస్తున్నారు.



# హోంగార్డుల బదిలీల కోసం దర్బార్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న హోంగార్డుల బదిలీల్లో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారని వార్త వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే.. రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత జిల్లాల పునర్విభజన సమయంలో జిల్లాల వారీగా హోంగార్డులను కేటాయించారు.కరీంనగర్ నుండి కొత్తగా ఏర్పడిన జిల్లాలకు బదిలీపై వెళ్లిన హోంగార్డులకు గత 9 సంవత్సరాలుగా బదిలీలు జరగలేదని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. వారి అభ్యర్థన మేరకు త్వరలో బదిలీలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.బదిలీలు పారదర్శకంగా నిర్వహించేం దుకు చర్యలు తీసుకున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ఇందుకోసం పోలీస్ కమిషనర్ అధ్యక్షతన ఇద్దరు ఏసీపీలు, ఏవో మరియు ఒక రిజర్వ్ ఇన్స్పెక్టర్‌తో కూడిన కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కరీంనగర్‌కు 300 మంది హోంగార్డుల సంఖ్య కేటాయించబడిందని ఆయన తెలిపారు. జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట, హన్మకొండ, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు బదిలీలు జరగనున్నాయని ఆయన వెల్లడించారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా బదిలీలు నిర్వహిస్తామని గౌష్ ఆలం స్పష్టం చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏటా హోం గార్డుల బదిలీలు చేపట్టాల్సి ఉండగా, గత కొంతకాలంగా అవి నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో గతంలో బదిలీ పై వెళ్లిన వారి అభ్యర్థన మేరకు బదిలీలు జరగనున్నాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏవో ముని రామయ్య ఏసిపి లు మాధవి, శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ , సురేష్ లతో పాటు హోమ్ గార్డులు పాల్గొన్నారు.

### పదవతరగతి సిబిఎస్సి ఫలితాల్లో

# పారమిత విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** సెంట్రల్ బోర్డు సి.బి.ఎస్.సి. విడుదల చేసిన పదవ తరగతి సిబిఎస్సి వార్షిక ఫలితాల్లో కరీంనగర్ నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల, పారమిత వరల్డ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాలలో 500 మొత్తం మార్కులకు గాను 488 మార్కులతో ఆకుల శ్రీరామ చంద్ర ,487రూపనిగమ మనోజ్ఞ ,481 స్ఫూర్తి, 480 మార్కులతో బి.వర్షిణి అత్యధిక ప్రతిభను సాధించారు.ఈ ఫలితాల్లో 62 మంది విద్యార్థులు 90 శాతం పైన మార్కులు సాధించగా,80 నుండి 100 శాతం సాధించిన విద్యార్థులు 160 మంది ఉన్నారు.100 శాతం ఉత్తీర్ణతో పారమిత విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధ్నిచారని ప్రత్యేకించి గణిత,సామాన్య శాస్త్రతో కలిపి అత్యధిక విద్యార్థులు అత్యుత్తమ మార్కుల శాతలతో ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం.శ్రీకర్, పి.గోపికృష్ణ తెలిపారు.పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్నిరంగాలలో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.అత్యధిక విద్యార్థులు అత్యుత్తమ శాతాలతో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ఇ. ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు.పాఠశాలకు ఉత్తమ సహకారాన్ని అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు చైర్మన్ ఇనుగంటి ప్రసాద రావు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన,అనుకర్ రావు, రశ్మిత, రాకేష్, ప్రాచీ, వినోదరావు, వి.యు. ఎం. ప్రసాద్, టి.ఎస్వి. రమణ, హన్మంతరావు,సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో,నాగరాజు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యటించిన మహిళా కమిషన్ సభ్యురాలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సఖి కేంద్రం, వృద్ధాశ్రమం పలు ప్రాంతాలలో మహిళా కమిషనర్ సభ్యురాలు రేవతి మంగళవారం పర్యటించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రేవతి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కలిసి జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ కార్యక్రమాలను చర్చించారు. అంగన్వాడీ కేంద్రాలకు 50 కొత్త భవనాలు 46 పాత భవనాలకు నిధులు మంజూరు చేయడం పట్ల మహిళా శిశు సంక్షేమ శాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నందుకు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. సఖి కేంద్రంను సందర్శించి అక్కడ గృహహింస బాధితులు ఎదుర్కొంటున్నటువంటి పలు సవాళ్లను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజంతో రివ్యూ నిర్వహించి జిల్లాలో గృహహింస బాధితులకు సత్వర న్యాయం అందించేలాగా కృషి చేయాలని సూచించారు . తదనంతరం మండేపల్లిలోని ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమము సందర్శించి అక్కడ మహిళలకు వృద్ధులకు అందుతున్నటువంటి సదుపాయాల గురించి ఆరా తీశారు. ప్రత్యేకంగా అక్కడ ఏర్పాటు చేసిన గార్డెనింగ్, తిది వసతులను చూసి చాలా సంతోషం వ్యక్తపరచడం జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సంక్షేమంలో ముందున్నదని కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారికత సిబ్బంది రోజా, రమ్య, సఖి కేంద్రం సిబ్బంది మమత, ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమం సిబ్బంది మమత పాల్గొన్నారు



# గంజాయి తాగిన, అమ్మిన కేసులు

## ఏసిపి శ్రీనివాస్ జీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



గంజాయి, అమ్మిన తాగిన చట్ట ప్రకారం కేసులు తప్పవని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో మత్తుకు బానిసైన యువకులను తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలలో కొంత మంది వ్యక్తులు గత కొన్ని రోజులుగా గంజాయి అమ్ముతున్నట్లు, సేవిస్తున్నట్లు సమాచారం అందిందదని, దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా తుమ్మనపల్లి గ్రామానికి చెందిన గొడిశాల సురేష్ భద్రాచలం ఏరియా నుండి గంజాయిని కొనుగోలు చేసి పలువురికి అమ్ముతున్నట్లు తెలిసిందని అన్నారు. ఎంజాయ్ కోసం అమ్మిన, సేవించిన చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి ఆరు నెలల జైలు శిక్ష పడుతుంది అన్నారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఎవరైనా గంజాయి తాగుతున్నట్లు లేదా అమ్ముతున్నట్లు తెలిస్తే వారిపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం సెక్షన్లు 8(సి) 20(బి ()(బి), 29 ఆఫ్ ఎన్డిపిఎస్ ఆక్ట్-1985 ప్రకారం శిక్షలు ఉంటాయన్నారు. 100 గ్రాముల కంటే తక్కువ దొరికితే ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ. 10,000 జరిమానా విధించవచ్చని, 100 గ్రాముల కంటే ఎక్కువ కానీ ఒక కిలో కంటే తక్కువ కలిగి ఉన్నట్లు దొరికితే, 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 1 లక్ష జరిమానా విధించవచ్చని, వ్యక్తి వద్ద ఒక కిలో గంజాయి లభిస్తే పది నుండి ఇరవై సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 12 లక్షల వరకు జరిమానా విధించవచ్చని పేర్కొన్నారు. 20+ కిలోలు దొరికితే 1020 సంవత్సరాల జైలు శిక్ష, 12 లక్షల జరిమానా విధిస్తారని తెలిపారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయికి అలవాటు పడినా లేదా అమ్ముతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు డయల్ 100 ద్వారా తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. గంజాయి తాగిన వ్యక్తి యూరిన్ పరీక్ష చేస్తే గంజాయి, డ్రగ్స్ నమూనాలు బయటపడతాయని, ఎవరైనా గంజాయి పీల్చే అలవాటు ఉందని అనుమానం వస్తే వెంటనే ఎబాన్ డ్రగ్ యూరిన్ టెస్టింగ్ కిట్ ద్వారా పరీక్షలు చేసి గుర్తించవచ్చు అన్నారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న 75 ప్రాంతాలను ఒప్పించినట్లు, ఆ ప్రదేశాల్లో నిఘా పెట్టినట్లు ఆయన తెలిపారు. ఏడిసి కమిటీలు చురుకుగా పని చేస్తాయని ఆయన తెలిపారు. గంజాయికి బానిస అయిన వారిని పట్టుకోవడంలో చురుకైన పాత్ర వహించిన సిఐ కరుణాకర్, ఎస్ఐ నరేందర్ రెడ్డి లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి ఆలయంలో చోరీ.. బంగారం, వెండి ఎత్తికెళ్లిన దుండగులు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





ఈహాలోక వైకుంఠంలో ప్రతి రోజు దూప, దీపాలు అందుకుంటున్న ఆలయాలలో దొంగలు దేవతమూర్తుల అభరణాలు ఎత్తుకెళ్లడం ఈ ఆధునిక సమాజం ఎటువెళ్తుందో అని మేధావివర్గాలు ముక్కులన వేలేసుకుంటున్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో తాటివనంలో ఎల్లమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం అర్ధరాత్రి చోరి జరిగినట్లు గుర్తించి, పోలీసులకు గౌడ సంఘం నాయకులు సమాచారం అందించారు. ఈ సంఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. గౌడ కులస్తుల దైవం ఎల్లమ్మతల్లి దేవాలయంలో దొంగలు రాత్రి వేళలో ఎవరు లేని సమయం గుర్తించి గుడి తాళాలు పగులగొట్టి ఎల్లమ్మ తల్లి మెడలోని మంగళసూత్రం, వెండి వస్తువులు, హుండి పగులగొట్టి నగదు దోచుకెళ్లినట్లు గౌడ కులస్తులు పోలీసులకు వివరించారు. రోజువారి వృత్తిలో నిమగ్నమైన గౌడ కులస్తులు తెల్లవారుజామున ఎల్లమ్మ తల్లిని దర్శించుకుందామని వచ్చిన వారికి గుడి తలుపులు పగులగొట్టి, అమ్మవారి మెడలో బంగారం, వెండి వస్తువులు, హుండి పగులగొట్టిన ఆనవాలు ఉండడం ఆశ్చర్యాన్ని గురిచేసిందన్నారు. ఆమ్మవారి మెడలో ఉన్న తులం బంగారం మంగళసూత్రం, ఐదు తులాల వెండి వస్తువులు, నగదుచోరికి గురైందన్నారు. గతంలో రెండుసార్లు చోరి జరిగినట్లు వారు తెలిపారు. చోరికి పాల్పడ్డ దుండగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, చోరికి గురైన సామాగ్రిని తమకు అప్పగించాలని గౌడకులస్తులు పోలీసులను కోరారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

# పెద్దపల్లిలో అగ్ని ప్రమాదం పేపర్ ప్లేట్ల తయారీ కేంద్రంలో ఘటన

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అగ్ని ప్రమాదం జరిగింది. చిన్న మసీదు సమీపంలో ఉన్న ఓ పేపర్ ప్లేట్ల తయారీ కేంద్రంలో మంగళవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. ఉన్నట్టుండి ఒక్కసారి భారీ మొత్తంలో మంటలు చెలరేగాయి. దీంతో గమనించిన స్థానికులు ఎంతో కష్టపడి మంటలను నియంత్రించారు. అప్పటికే పేపర్ ప్లేట్ల తయారీకి సంబంధించిన యంత్రాలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. సుమారు 10లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు నిర్వహకులు తెలిపారు. సమాచారం అందుకున్న పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ రావు అక్కడికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అగ్ని ప్రమాదం సంభవించడానికి గల కారణాలు ఇంకా తెలియరావాల్సి ఉంది.



# పదోన్నతిపై వెళుతున్న అధికారికి ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియా వర్క్ షాప్‌లో డిజిఎంగా విధులు నిర్వహించి ఎజిఎంగా పదోన్నతితో భూపాలపల్లికి ఏరియాకు బదిలీపై వెళుతున్న ఎర్రన్నను ఏరియా జిఎం బి.వెంకటయ్య, ముఖ్య అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు వారితో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాముడు, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డిజిఎంలు ధనుంజయ ఎస్.అనిల్ కుమార్, మురళీకృష్ణ, మాధవరావు, సుజన్ మెహర, నరసింహులు తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## మహిళా అదృశ్యం

గంగాధర.. ప్రభాతవార్త:



గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామంలో కనకట్ల శిరీష అనే మహిళ కనిపించకుండా పోయినట్లు తండ్రి, పిల్లి బాబు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ట్రైనీ ఎస్సై స్వాతి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే ఈ నెల 10 వ తారీకు రాత్రి 7 గంటల సమయంలో కనపట్ల శిరీష అల్లుడు మహేష్ డబ్బుల విషయంలో చిన్న గొడవ పడ్డారని మరుసటి రోజు ఉదయం ఉప్పర మల్యాల బస్టాండులో నిలబడి ఉన్న శిరీష ను తండ్రి బాబు, భర్త ఆమెను చూసి ఎటు వెళ్తున్నావు అని అడగగా గంగాధర వెళ్ళి సామాను కొనుక్కొని వస్తానని చెప్పి వెళ్లిన శిరీష మళ్ళీ తిరిగి రాలేదు అని వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ట్రైనీ ఎస్సై స్వాతి తెలిపారు.

## ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు

### పట్టణ సిఐ. వేణుగోపాల్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో మద్యం మత్తులో సోమవారం రాత్రి కారు నడిపి ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ సిఐ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదం రాజశేఖర్ దర ఖాస్తు మేరకు నిందితునిపై జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్. వేణుగోపాల్ కేసు నమోదు చేసి నిందితుణ్ణి అరెస్టు చేసి జైలు కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ నేరానికి గరిష్టంగా జీవిత ఖైదు శిక్ష విధించడం జరుగుతుందని, ఎవరైనా ఒక వ్యక్తి తాగి వాహనం నడపడం వలన ప్రమాదం జరుగుతుంది అని తెలిసి కూడా మద్యం మత్తులో వాహనం నడిపి రోడ్డు ప్రమాదాలు చేస్తే ఈ సెక్షన్ కింద కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని చింతలవాడ, అల్లమయ్య గుట్ట ప్రాంతానికి చెందిన టేకు సాయిలు (35) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాయిలు హమాలి కూలిగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సాయిలు భార్య, ముగ్గురు పిల్లలు గత నాలుగు రోజుల క్రితం తల్లి గారింటికి వెళ్లారు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. సాయిల మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

## పిడుగు పాటుకు గురై పాడి ఆవు మృతి

కొనరావుపేట, ప్రభాతవార్త:

కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో మంగళవారం పిడుగు పాటుకు గురై పాడి ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన అక్కనపల్లి రమేష్ అనే రైతు తన పాడి ఆవును రోజు మాదిరిగానే ఇంటి సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో మేత కోసం కట్టేశాడు. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడటంతో పిడుగు పడి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. పాడి ఆవుతో ఉపాధి పొందుతున్న రమేష్, అది మృతి చెందడంతో ఉపాధి కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే గ్రామానికి చెందిన అక్కనపల్లి శంకరయ్య ఇంటి ప్రహారీ భారీ వర్షానికి కూలిపోయింది. దీంతో తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి

మేడిపల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో. ముఖ్యమంత్రి సహయ నిది చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ లక్ష యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందనన్నారు. మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కూనరపు లక్షి మ్ర ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కు మంజూరి కాగ మంగళవారం ఉదయం లబ్ధిదారునికి అంద జేశారు.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.. ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకు న్నారన్నారు. పలు ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్‌ఓసి ల ద్వారా ఇప్పటి వరకు రూ. 20 కోట్ల పైచిలుకు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కెం జలంధర్ గౌడ్, ఎదులాపురం వేణు, చిట్యాలా రాజేష్, ముస్కెం క్రాంతి కుమార్, సూదబోయిని రాజేష్, ముస్కెం నారాయణ, దుంపల శ్రీనాథ్, జక్కుల రాజేష్, ఎండీ అన్వర్, కుంట నారాయణ, పాకాళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా కోసం స్థల పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 18న ఆదివారం సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళా కోసం జిఎం డి.లలిత్ కుమార్, అధికారుల బృందం స్థల పరిశీలన చేపట్టారు. కమ్యూనిటీ హాల్, జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో స్థలాన్ని పరిశీలించారు. బస్టాండ్‌కు, మెయిన్ రోడ్డుకు దగ్గర ఉన్నందున కమ్యూనిటీ హాల్‌ను జాబ్ మేళా నిర్వహించేందుకు ఎంపిక చేశారు. సుమారు 10 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొంటారని, వారికి సరిపడా షామియానాలు, చల్లదనం కొరకు కూలర్స్, త్రాగు నీరు, హెల్ప్ డెస్క్ కౌంటర్లు, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, ఇంటర్వ్యూల కొరకు ప్రత్యేక సెల్స్, వచ్చే కంపెనీల వారికి ప్రత్యేక వసతి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, అత్యున్నత అధికారులకు సరిపడా స్టేజీలు ఏర్పాట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జాబ్ మేళా విజయవంతం చేయడంలో అధికారులు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అన్ని గనుల సంక్షేమాధికారులు పెద్ద ఎత్తున ఉద్యోగుల పిల్లలు పాల్గొనేలా చూడాలని తెలిపారు. వివిధ డిపార్ట్‌మెంట్ల ఉన్నతాధికారులు వారికి నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం



గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఎన్విరాన్‌మెంట్ డిజిఎం ఆంజనేయ ప్రసాద్, డిజిఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజిఎం వరప్రసాద్, పర్సనల్ మెనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, అధికారులు డెనిల్ కుమార్, వీరారెడ్డి, నాయకులు రంగు శ్రీనివాస్, పొలసాని శ్రీనివాస్, మహంకాళి స్వామి, దీటి బాలరాజు, గట్ల రమేష్ తదితరులున్నారు.

# ఎల్లమ్మ పట్నాలు బోనాల పండుగలో పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో ఎల్లమ్మ పట్నాలు బోనాల పండుగలో పాల్గొని ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వారి వెంట మాజీ సర్పంచ్ సంధ్య శ్రీనివాస్ రెడ్డి రాజిరెడ్డి మల్లారెడ్డి లింగారెడ్డి మల్లేశం గౌడ్ అశోక్ గౌడ్ మోహన్ రెడ్డి లక్ష్మారెడ్డి డి గంగారెడ్డి రాము మారుతి సతీష్ శేఖర్ పుప్పాల శేఖర్ విష్ణు చందు తదితర నాయకులు పాల్గొన్నారు

# గుడిసెవాసుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త

అమీనాబాద్ శివారు పనికర గుట్ట దగ్గర ప్రభుత్వ భూమిలో కడు నిరుపేదలు వేసుకున్న గుడిసెల సమస్యను వెంటనే పరిష్కరించాలని చెన్నారావుపేట తహసీల్దార్ ఫణికుమార్ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం అందించారు. అనంతరం సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకశవులు మాట్లాడుతూ 17 సంవత్సరాలుగా అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని నిరుపేదలకు అండగా ఉంటూ గుడిసెలు వేయిస్తే వేసిన గుడిసెలను తొలగించడం జరిగింది. నేడు ఇచ్చిన హామిని ప్రభుత్వ అధికారులు నెరవేర్చి గుడిసెలు వేసుకున్న కడు నిరుపేదలైనటువంటి పేదవారికి తగు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు. లేనిపక్షంలో పేదవారికి న్యాయం జరిగే వరకు దశల వారిగా పోరాటాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

# వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ఉపయోగించి అద్భుతాలు సృష్టించాలి

## మండల తాసిల్దార్ కే రవీందర్

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 13

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ఉపయోగించి అద్భుతాలు సృష్టించాలని మండల తాసిల్దార్ కే రవీందర్ విద్యార్థులకు సూచించారు మండల కేంద్రంలో వ్యవసాయ కళాశాల వరంగల్ వారి జాతీయ సేవా పథకం లో భాగంగా ముగింపు కార్యక్రమం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు తయారు చేసిన సేంద్రీయ వ్యవసాయం, వాటర్ హార్వెస్ట్ సిస్టం, తేనె పురుగుల పెంపకం, సమగ్ర వ్యవసాయం పై పలు నమూనాలను పరిశీలించి వీటిపై విద్యార్థులకు ఉన్న అవగాహన గురించి అడిగి తెలుసుకుని ఉత్తమ వాలంటీర్లు హనుమాండ్ల కిరణ్, శ్రీరాం లకు మెమొంటో అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్, గోపిక వ్యవసాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త

మే 7 బాలాజీ విద్యాసంస్థలో ఒక్కటైనా బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ద్వారకపేట రోడ్డు నర్సంపేటలో ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు వేసవి సెలవుల్లో ప్రత్యేకమైన శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ శిభిరంలో భాగంగా యోగ, కరాటే, డ్యాన్స్, అబాకస్, గేమ్స్ భగవద్గీత మొదలగు వాటిలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిబిరంలో ప్రత్యేకంగా పిల్లల మానసిక ఉల్లాసానికై పాకాల సరస్సు, మాదన్నపేట సరస్సును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ డా.రాజేంద్రప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వేసవిలో విద్యార్థినీ విద్యార్థులను సెల్ ఫోన్‌కి దూరంగా ఉంచుతూ వారి మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి యోగా కరాటే లాంటిది ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.వనజ మాట్లాడుతూ పిల్లల వ్యక్తిత్వ వివాకాసానికి శాశ్వత మానసిక అభివృద్ధికి భగవద్గీత భోదన ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి శిక్షణ శిబిరాలను తల్లిదండ్రులు వినియోగించుకొని వారి పిల్లల వ్యక్తిత్వ వికాసానికి, మానసిక అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.

# కోరుట్ల వార్త



# రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించు కోవాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ అనే ప్రాసెస్ కి రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ఆధార్ కార్డు పట్టాదారు పాస్బుక్, ఆధార్ లింక్ తో ఉన్న మొబైల్ నెంబర్ తో సంబంధిత తినివీ తో సంప్రదించి వారి పేరును నమోదు చేసుకోవచ్చున్నారు. కేంద్ర ప్రభుత్వ సంబంధిత పథకాలు సాఫీగా కొనసాగించడానికి ఫార్మర్ రిజిస్ట్రీ నంబర్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప ఆలయానికి విరాళం అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో సుమారు 60 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న, ప్రహారీ గోడ, అర్చకులకు, సిబ్బందికీ, స్వాములకు నిలయం నిర్మాణ పనులకు పనులు చేపడుతున్నారు. ఇట్టి నిర్మాణ పనులకు గాను ఆత్మీయ అనుబంధం3 అధ్యక్షులు శ్రీ గడ్డం మధు అధ్యక్షతన నిర్వహిస్తున్న ఆత్మీయ అనుబంధం పక్షాన గతంలో ప్రకటించిన రూ. 1లక్ష 1వేయి 16 నగదు ఈరోజు సమర్పించారు. ఆలయ నిర్మాణానికి సహక రించిన ఆత్మీయ అనుబంధ సభ్యులకు ఆలయ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగింపు

కోరుట్ల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ స్కీమ్ ఫీజు చెల్లింపు గడువు ఈనెల 31 వరకు పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు. ఎల్ఆర్ఎస్ స్కీం కింద భూములు క్రమబద్ధీకరణ చేసుకొని వారు క్రమబద్ధీకరణ చేసుకొనుటకు 25!! రాయితీ కల్పించబడిందని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.

# గిగ్ వర్కర్స్ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

భూపాలపల్లి, మే 13, ప్రభాతవార్త

గిగ్ (ప్లాట్‌ఫాం) వర్కర్ల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. గిగ్ వర్కర్ల సమస్యల విషయం జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.గిగ్ వర్కర్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక బిల్లును త్వరలోనే రూపొందించనుందని చెప్పారు. ఇది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ఉంటుందని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై ఇప్పటికే ప్రకటన చేసినట్లు కూడా ఆయన తెలిపారు. త్వరలోనే దీనిపై మరింత స్పష్టమైన సమాచారం ఇవ్వనున్నట్లు తెలియజేశారు.

# గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో 13 కోట్ల 38 లక్షలతో 20వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు ఈ సందర్భంగా రాయల్ నాగేశ్వర్ రావు గారు మాట్లాడుతూ జగిత్యాల వ్యవసాయ ఆధారిత ప్రాంతం అని గోదాంల నిర్మాణం అత్యంత ఆవశ్యకం అన్నారు ఏడాది కాలంలో గోదాంను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు దేశంలోనే తెలంగాణ లో అత్యంత వరి దిగుబడి ఉన్నందున 5 నుండి 10 లక్షల టన్నుల గోదాం ల నిర్మాణం చేపట్టే కార్యక్రమం జరిగిందని ఇప్పటివరకు 2.5 లక్షల టన్నుల గోదాంలకు ప్రణాళిక సిద్ధం చేయటం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూగోదాంల నిర్మాణం తో కూలీలకు ఉపాధి రైతులకు అత్యంత ప్రయోజనం అని మద్దతు ధర లేని పంటలకు ధర వచ్చే వరకు గోదాం లలో నిల్వ చేసుకోని తర్వాత లాభం పొందవచ్చు అని ఈ సందర్భంగా తెలిపారు గత 10 ఏండ్ల లో 20వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మిస్తే ఈ ఏడాదిలో 20వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మించబోతున్నామన్నారు.ఇంకొక 20 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం అవసరం ఉందని జగిత్యాల కు రైల్వే స్టేషన్ అందుబాటులో ఉండడంతో గోదాం అవసరం అని తెలిపారు గోదాంకు వచ్చే రహదారి విస్తరణ చేయాలని,వాహనాల రాకపోకలు గ్రామానికి ఇబ్బంది కాకుండా బైపాస్ రోడ్డు విస్తరణ చేపడతాం తెలిపారు .గ్రామంలో ఈ జి ఎస్ నిధులు ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 60 లక్షల రహదాలు పనులు చేపట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో గిడ్డంగుల డి ఇ శ్రీనివాస్ ఎమ్మార్వో శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం నాయకులు నక్కల రవీందర్ రెడ్డి సదాశివ రావు గడ్డం నారాయణ రెడ్డి చెరుకు జాన్ ,అంకం సతీష్, మహేశ్వర్ రావు గిద్దె శంకర్,నారాయణ గౌడ్ బోనగిరినారాయణ రాజ గౌడ్ చిరనరేష్ దుమాల రాజ్ కుమార్ సత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ములసపుమహేష్ మహేష్ శేఖర్ గంగారాం రాజు కత్రోజ్ గిరి ప్రవీణ్ రావు కోటేశ్వర రావు రవి శంకర్ అధికారులు,రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్

జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:

2025 పాలిసెట్ ఎంట్రెన్స్ పరీక్ష జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం ఆరు పరీక్షా కేంద్రాలు కోరుట్ల పట్టణంలోని ఐదు పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన పాలిసెట్ 2025 ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి అని అధికారులు తెలియజేశారు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల పట్టణంలో 2190 విద్యార్థులకు గాను 2085 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని 95.2 శాతం గాను హాజరయ్యారని దాంతోపాటుగా కోరుట్ల పట్టణం కేంద్రంలో ఐదు పరీక్ష కేంద్రాలలో 1330 విద్యార్థులకు గాను 1253 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని కోరుట్ల పట్టణంలో 94.21 శాతం హాజరయ్యారని జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అరిగల అశోక్ తెలియజేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మొత్తం పాలీసెట్ పరీక్షకు అలర్ట్ అయిన విద్యార్థుల సంఖ్య 3520 కి గాను 3338 మంది విద్యార్థులు హాజరై 94.8 గాను పరీక్షకు హాజరయ్యారని ప్రొఫెసర్ అరిగేలా అశోక్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలో సహ కోఆర్డినేటర్ గా సమన్వయకర్తగా డాక్టర్ జివిఆర్ సాయి మధుకర్ అసిస్టెంట్ సమన్వయకర్తగా డాక్టర్ పడాల తిరుపతి ప్రతీక రూట్ అధికారులుగా డాక్టర్ జి చంద్రయ్య డాక్టర్ కోలగాని మహేష్, ఎస్ కె ఎన్ ఆర్ పరీక్ష కేంద్రంలో పరిశీలకులుగా డాక్టర్ ఆర్ దశరథం విధులు నిర్వహించారు వీరితోపాటు టెక్నికల్ సాంకేతిక విభాగంలో ఎం గణేష్ ముఖ్య భూమిక పోషించారని వారు పేర్కొన్నారు. ఈ పరీక్ష ప్రశాంతంగా నిర్వహణలో పాల్గొన్న అధికార గణాంకానికి ముఖ్యంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అడిషనల్ కలెక్టర్, కలెక్టరేట్ సిబ్బందికి, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు సిబ్బందికి, ఆరోగ్యశాఖ వారికి, విద్యుత్ శాఖ వారికి, విద్యాశాఖ వారికి, మున్సిపల్ అధికారులకి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. కోరుట్ల పట్టణ రీజనల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విజయమోహన్ గారికి పాలీసెట్ అధికార సిబ్బందికి జగిత్యాల జిల్లా లో విధులు నిర్వహించిన రాష్ట్ర ప్రత్యేక పరిశీలకులు డాక్టర్ సిహెచ్ యాదయ్య గారికి వివిధ పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లకు జాయింట్ చీఫ్ సూపర్నర్లకు అడిషనల్ చీఫ్ సూపర్డెంట్ లకు రూట్ ఆఫీసర్లకు ప్రత్యేక ధన్యవాదాలు ప్రొఫెసర్ అరిగేలా అశోక్ తెలియజేశారు.

## రాజివ్‌యువ వికాస్ అప్లికేషన్ దరఖాస్తు పత్రాలను అందజేయడానికి నేడే చివరిరోజు

### -దరఖాస్తు పత్రాలను మండల్ ఆఫీస్ లో అందజేసిన వారివే పరిశీలనకు అవకాశం

### -ఎంపీడీవో లచ్చాలు

బీర్ పూర్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజు యువ వికాస్ పథకం కు అప్లై చేసుకోవడానికి చివరి తేదీ ముగిసి చాలా రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఇంకా 135 మంది అప్లికేషన్ దారులు తమ దరఖాస్తు పత్రాలను మండల ఆఫీసులో అందజేయలేదని ఎంపీడీవో లచ్చాలు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి ఆన్లైన్లో అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం నుండి వస్తున్న సూచనల మేరకు బీర్పూర్ మండలంలో ఆన్లైన్లో అప్లై చేసిన అప్లికేషన్ దారులందరి దరఖాస్తు పత్రాలను మండల ద్వారా పరిశీలించి ప్రభుత్వానికి అందజేయాలని మండల అధికారులు నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో దరఖాస్తు పత్రాలను అందజేయకపోవడం వలన చాలామంది ఆశావాహులు నష్టపోవాల్సి వస్తుందని ఇప్పటికీ సమయం ఉన్నందున ఇంకా దరఖాస్తు పత్రాలను అందజేయని వారికి నేడే అందజేయడానికి చివరి రోజు అని మండల కార్యాలయంలో దరఖాస్తు పత్రాలను అందజేయాలని సూచించారు. బీర్పూర్ మండలంలో 17 గ్రామ పంచాయతీలలో వచ్చినటువంటి దరఖాస్తులలో దరఖాస్తు దారులను వారి వారి ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదిస్తున్నప్పటికీ చాలామంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఎన్నిసార్లు తమ అధికారుల ద్వారా గుర్తు చేసినప్పటికీ దరఖాస్తు పత్రాలను అందజేయడం లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సూచన మేరకు అప్లికేషన్ దారులకు చివరి అవకాశం కల్పిస్తున్నామని రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుదారులందరూ తప్పనిసరిగా దరఖాస్తు పత్రాలను మండల ఆఫీసులో అందజేయాలని, ఈరోజు వరకు దరఖాస్తు పత్రాలను అందజేయాలని, దరఖాస్తు పత్రాలను అందజేయని వారివి పూర్తిగా రిజెక్ట్ అవుతాయని ఎంపీడీవో తెలిపారు.

## దుబాయిలో ట్రావెల్ బ్యాన్ కేసులో జైలు పాలయిన ఎల్లాపూర్ వాసి

### సీఎంఓ ద్వారా పరిష్కారానికి జి. చిన్నారెడ్డి హామీ

జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:



యూఏఈ దేశంలోని దుబాయిలో జగిత్యాల జిల్లావాసి ఒకరు తన బ్యాంకు ఖాతాను ఇతరులు దుర్వినియోగం చేసిన కేసులో ట్రావెల్ బ్యాన్ కు గురై జైలు పాలయిన సంఘటన ఇటీవల జరిగింది. జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు మధుకర్ (27) అనే యువకుడి ఖాతా ద్వారా ఎవరో లావాదేవీలు జరిపినందున అజ్మాన్ లోని కోర్టు అతనిపై ప్రయాణ నిషేధం (ట్రావెల్ బ్యాన్) విధించింది. మధుకర్ తల్లిదండ్రులు మల్లవ్వ, అంజయ్యలు మంగళవారం హైదరాబాద్, బేగంపేట ప్రజాభవన్ లో ఖిప్రవాసీ ప్రజావాణిఖి లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట ఒక వినతి పత్రం సమర్పించారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచన మేరకు ప్రజాభవన్ కు చేరుకున్న వారికి ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి సహకరించారు. సీఎంఓ ద్వారా ప్రత్యేక శ్రద్ధతో సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని ప్రజావాణి ఇంచార్జి, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి వారికి హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశంలో జైలు పాలయిన మధుకర్ కు కాన్సులర్ (దౌత్య) సహాయంతో పాటు న్యాయవాదిని సమకూర్చి ఉచిత న్యాయ సహాయం అందించి ఇండియాకు వాపస్ తెప్పించాలని వారు అభ్యర్థించారు. న్యూ ఢిల్లీ లోని భారత విదేశాంగ శాఖతో, దుబాయి లోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి తన కుమారుడిని ఆదుకోవాలని వారు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. వినతి పత్రం ప్రతిని తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (న్యాయ సేవాధికార సంస్థ) కు కూడా పంపారు.

# జగిత్యాల వార్త



## గుల్లపేట లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గుల్లపేట గ్రామంలో సోమవారం రోజున పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా 18 తెల్ల జాతి పశువులకు 218 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు ఇట్టి కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మతి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావాని వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు గంగాధర్ విశాల్ నరేష్ ఆఫీస్ సబార్డినేట్స్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ జీవులకు సన్మానం

### శ్రీను ప్రవీణ్ లను ఆత్మీయా సత్కారం

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణములో గత రెండు దశాబ్దాలుగా ద్విచక్ర వాహనాల మెకానిక్ రంగంలో విశేష సేవలు అందిస్తున్న అంతర్గాం గ్రామానికి చెందిన శ్రీను, ప్రవీణ్ లను మంగళవారం కళాశ్రీ అధినేత గుండేటి రాజు ఆత్మీయా సత్కారం చేశారు.ఇద్దరు అన్నదమ్ములు గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి పట్టణ ప్రజలకు ద్విచక్ర వాహనాల మెకానిక్ సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.నీతి నిజాయితీగా మెకానిక్ రంగంలో తమ వంతు సేవలందిస్తూ ప్రజల నుండి మంచి ఆదర్శ మెకానికులు గా గుర్తింపు పొందారు.

## రేణుక ఎల్లమ్మ బోనాల జాతరకు హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొరండ్ల గ్రామంలో మంగళవారం రోజున జరిగిన రేణుక ఎల్లమ్మ దేవి పట్నాలు బోనాల జాతరకు హాజరై రేణుక ఎల్లమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట గ్రామస్తులు ఉన్నారు.

# కొనుగోళ్ల జాప్యపై ఎమ్మెల్యే ఆగ్రహం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలం వర్షకొండ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ధాన్యం కొనుగోళ్లలో నెలల తరబడి జాప్యం చేస్తుం డడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి పంట కోసి నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు చేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి వసతులు లేకున్నా ఆగమేఘాల మీద కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఇప్పటివరకు అధికారులు కన్నెత్తి కూడా చూడలేదని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం జరుగుతుందని ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్ప ఎక్కడా సమర్థవంతంగా జరగడం లేదని విమర్శించారు. సాయంత్రం వేళలలో ఉరుములు, ఈదురు గాలులు కూడిన వర్షాలు కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రైతులు రెక్కల కష్టాన్ని ప్రభుత్వం ఇంత దారుణంగా చూడడం సరికాదని మండిపడ్డారు. మరో వైపు నియోజకవర్గంలో తూకం వేసిన ధాన్యం బస్తాలు నిల్వలు ఉన్నాయని, లారీల కోసం రైతులు ఎదురు చూసురున్నారని తెలిపారు. మరో పదిహేను రోజులు గడిస్తే వర్షాలు పడుతాయని, అప్పుడు ధాన్యం పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా డిసిఓ మనోజ్ తో ఫోన్ లో మాట్లాడి నియోజకవర్గంలో వరి ధాన్య కొనుగోల్లు వేగవంతం చేయాలని తడిచిన ధాన్యాన్ని కూడా తక్షణమే కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఏలాల దశరథ్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి , జెడి సుమన్, ఆరేళ్ల రాజా గౌడ్, బట్టు శేఖర్, దొంతుల తుకారం, రైతులు తదితరులున్నారు.

# ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్‌కు ఎంపికైన విద్యార్థినికి సన్మానం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణానికి చెందిన మెడిచెలిమెల సహస్ర అర్చరీ విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్ కు ఎంపికైన సందర్భంగా,పట్టణంలోని విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యుడు మేడిచెలిమెల రాజేష్ కుమార్తె సహస్ర ను మంగళవారం మనుమయ సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు.ఇటీవల పూణేలో నిర్వహించబడిన ఆర్మీ బాలికల స్పోర్ట్స్ కంపెనీ ర్యాలీలో పాల్గొని ప్రతిభ చూపి,ఆర్మీ స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్,ఆర్చరీ విభాగంలో మన సంఘం ముద్దు బిడ్డ సహస్ర సీటు సాధించడం మన అందరికీ గర్వ కారణం అని సంఘ అధ్యక్షులు కొండ మురళి పేర్కొన్నారు.అలాగే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మన రాష్ట్రం,దేశం తరఫున ప్రతిష్టాత్మకమైన పతకం సాధిం చాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిభా వంతురాలిగా తీర్చిదిద్దడానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను సంఘం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఇంద్రాల ఈశ్వర్,ఎదులాపురం కుమార్, మద్దెనపల్లి స్వామి,గౌరవ అధ్యక్షులు కొడిమ్యాల వెంకట స్వామి,గజేంద్ర, భీష్మాచారి, మ్యాడపు అశోక్, గుగ్గిళ్ళ లక్ష్మణ్,సనుగుల మాణిక్యం,ఏలేశ్వరం రాజన్న, గడిపెల్లి భూమేశ్వర్,చంద్రగిరి రామకృష్ణ,గన్నారపు వంశీ, శంభోజి శ్రీధర్,మేడిచెలిమెల శంకర్,సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయం

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన బైరవేణి సతీష్ గౌడ్ (30) ఇటీవల అనారోగ్యంతో మరణించగా,మెట్పల్లి పట్టణానికి చెందిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు మంగళవారం మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు.ఈకార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్‌గౌడ్,బండి లింగస్వామి గౌడ్, ఏనుగు వెంకట్ రెడ్డి,మొర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు బట్ట సుధాకర్‌ను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని అరవింద్ నగర్‌లో పెద్దలు బట్టు సుధాకర్ అనారోగ్యంతో ఉండగా వారి నివాసంలో కలిసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వారి వెంట. జగిత్యాల జిల్లా ఆర్టిఏ మెంబర్ , జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమటాల శ్రీనివాస్ శివ తదితర నాయకులు ఉన్నారు...



## షీ టీం అవగాహన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ట్రినిటి జూనియర్ కాలేజీలో పాలిసెట్ ఎగ్జామ్ రాసే పిల్లల తల్లిదండ్రులకు మంగళవారం షీ టీం అవగాహన సదస్సు నిర్వహించింది. షీ టీం ఇన్‌చార్జ్, ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో, జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి!! సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏ్కదెనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు స్నేహలత, మోనిక, సురేష్ పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తుల జెండా పండుగ

*దుగ్గొండి, మే 13, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో హనుమాన్ భక్తులు జెండా పండుగను ఘనంగా మంగళవారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో గ్రామ దేవతకు పాలాభిషేకం, జలాభిషేకం చేశారు. ముందుగా అంజనేయస్వామికి టెంకాయ సమర్పించి దేవున్ని వేడుకున్నారు.

# మెట్‌పల్లి వార్త



## చెక్కులు పంపిణీ చేసిన జువ్వాడి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు మంగళవారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 5,07,500 విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం చేయూతను అందిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వమని వివరించారు. ఆయనతో పాటు ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, తిమ్మాపూర్ సింగిల్ విండో చైర్మన్ బాస శ్రావణ్ కుమార్, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, నాయకులు నల్ల రమేష్, పెంట లింబాద్రి, వాల్గోట్ నరేష్, చిలివేరి దేవయ్య, వేల్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఆరోగ్య రక్షణ పట్ల శ్రద్ధ వహించాలి

### మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ కార్మికులు విధి నిర్వహణలో ఆరోగ్య రక్షణకు శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ మోహన్ మంగళవారం హ్యాండ్ గ్లౌజులు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..పారిశుధ్య కార్మికులు ప్రజల నుండి చెత్త సేకరించినప్పుడు గాని,చెత్త ఎత్తేటప్పుడు గాని హ్యాండ్ గ్లౌజులు తప్పకుండా వాడాలని,పారిశుధ్య కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ముజీబ్,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పోలీసులకు పట్టుబడ్డ గొర్ల దొంగలు

**తరిగొప్పుల, మే 13 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండల పరిధిలోని అబ్దుల్ నాగారం గ్రామానికి చెందిన నీల కనకయ్య అనే రైతు తొమ్మిది మేకలు, ఒక గొర్రెను గుర్తు తెలియని దొంగలు రాత్రి సమయంలో కొన్ని నెలలు క్రితం దొంగిలించారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్ఐ జి. శ్రీదేవి తమ సిబ్బందితో మంగళవారం గస్తీ నిర్వహిస్తుండగా మరియపురం బస్టాండ్ వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమాన స్పదంగా కనిపించి పారిపోతుండగా వారిని పట్టుకొని విచారించగా మేకలను దొంగిలించింది తామేనని ఒప్పుకున్నారని, గండికోట సతీష్, రాపోలు వంశీ, కొమ్మరాజుల రాకేష్ అనే ముగ్గురు నిందితుల నుండి దీనికి సంబంధించిన 60వేల రూపాయలను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యనిమిత్తం కోర్టులో హాజరు పరచమైనదని ఎస్సై తెలిపారు. ఎవరైనా ఇటువంటి దొంగతనాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## ఇసుక టాక్స్ పాలసీ తీసుకురావాలి.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో అమలవుతున్న ఇసుక టాక్స్ పాలసీని సిరిసిల్లలో కూడా అమలు చేయాలని కోరారు.సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ఇసుక పాలసీని తీసుకురావాలని పేర్కొన్నారు.జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి లు ఈ విషయంలో చొరవచూపాలని విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వ హయంలో జరిగిన అవకతవలతోనే ఇసుక రవాణా విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో సామాన్యులకు సైతం ఇసుక అందుబాటులో ఉండేటట్లు నిర్ణయం తీసుకోవాలని అన్నారు.దూరాన్ని బట్టి ఇసుక రవాణాకు చాలన్ కట్టే విధంగా ఇసుక పాలసీని అమలు చేయాలని అన్నారు.అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటునే,సామాన్యులకు ఇసుక సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలు, పొన్నాల పరశురాములు,మండల కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి,మునిగల రాజు,గుగ్గిల శ్రీకాంత్,కొత్త రవీందర్,వాసు,మిరాల శ్రీనివాస్ యాదవ్, సత్తు శ్రీనివాస్ రెడ్డి,భరత్,అభి,బాలసాని శ్రీనివాస్,జనార్దన్ రెడ్డి,మైపాల్ రెడ్డి,చంద్రారెడ్డి, తదితరు పాల్గొన్నారు..

## ఈదురు గాలులకు కూలిన రేకుల ఇల్లు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండలంలో మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు,అకాల వర్షానికి జిల్లెల్ల గ్రామానికి చెందిన ఆకారపు రాజయ్య కు చెందిన రేకుల ఇల్లు కూలి కూలిపోయి నేల మట్టమయింది.బలమైన ఈదురు గాలులకు రేకుల ఇల్లు కూలి పూర్తిగా ధ్వంసమై రాజయ్య కుటుంబం రోడ్డున పడింది.నిరుపేద కుటుంబానికి చెందిన రాజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఇల్లు కూలిపోయి నిరాశ్రయులైన పేద కుటుంబానికి ప్రజా ప్రతినిధ ులు,నా యకులు, దాతలు అండగా నిలువాలని స్థానికులు కోరారు.

## బోర్ మోటార్ల ను చోరీ చేసిన దొంగలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో రెండు బోర్ మోటార్లను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నీటి ఎద్దడి తీర్చేందుకు జాఫర్ కాలనీలో,పద్మశాలి సంఘం భవనం వద్ద ఎంపీ నిధుల నుండి రెండు బోర్ మోటార్లు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో బిజెపి నాయకులు వేయించారు అని తెలిపారు.ప్రతి రోజు కాలనీ వాసులు ఈ బోర్ ల నుండి నీటిని వాడుకుంటున్నారని అన్నారు. మంగళవారం ఉదయం బోర్ మోటర్ నడవడం లేదని చూడడంతో మోటర్లు చోరీ అయినట్లు గమనించామని పేర్కొన్నారు.బోర్ మోటార్లు చోరీ అయిన విషయాన్ని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ప్రొబేషనరీ ఎస్సై వినీత రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..



## యువతి వివాహానికి టేకు ఆదంజేత

ఇల్లంతకుంట,ప్రభాతవా

మండలములోని ఓబులా పూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చీమల ఐలయ్య యాదవ్‌రజిత పుత్రిక రేష్మప్రశాంత్ యాదవ్ వివాహానికి టేకు మంచాలు అందించారు. బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి10 వేల రూపాయలు విలువ చేసే మంచాలు అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి మల్లయ్య, పెంటల వేణు, భూపతి ముత్తయ్య, అరె రామయ్య, నాయిని ముత్తయ్య, ఉమ్మారెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎర్రవెల్లి రవి, గుండేటి ప్రవీణ్, విక్రుతి అభిలాష్ రెడ్డి, పిట్టల ప్రణయ్, బొంగొని శ్రీనివాస్, రాములు, పద్మవ్వ, మల్లయ్య ఉన్నారు.

## పేదల ఆర్థిక భరోసా సి ఎం ఆర్ ఎఫ్ నిధి

, వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని వీర్నపల్లి గ్రామానికి చెందిన అన్నారం స్రవంతి కి 25000 రూపాయల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు,ఏ ఎం సి డైరెక్టర్ పెడతానపెల్లి చందమోళి ఆధ్వర్యంలో అందజేశారు ఇట్టి చెక్కు పంపిణి కార్యక్రమంలో భూత శ్రీనివాస్,జోగుల కాంతయ్య, దేశరాజు కుమార్, ప్రకాష్ నాయక్, ఏ ఎం సి డైరెక్టర్ సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రజాపాలన లొ అక్రమ ఇసుక మాఫియా కు అడ్డుకట

గంభీరావు పేట, ప్రభాతవార్త

:కాంగ్రెస్ ప్రజా పాలనలో అక్రమ ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేసినట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్ అన్నారు. మంగళవారము గంబీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ తొమ్మిది సంవత్సరాల పాలనలో పేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ఇసుక మాఫియాను పెంపొందించి ఒక ముఠాగా ఏర్పాటు చేసి విచ్చలవిడిగా విక్రయించి డబ్బులు సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. వారు చేస్తున్న ఇసుక దోపిడీ దురాగతాన్ని అడ్డుకున్నందుకు నేరెళ్ల యువతను విచక్షణ రహితంగా హింసించి ఎన్నో ప్రలోభాలకు గురి చేశారని గుర్తు చేశారు. అడ్డదారిగా ఇసుకను అమ్ముకున్న ఘనత బిఆర్ఎస్ పార్టీ నాయకులదని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము అందుకు భిన్నంగా సహజ వనరులను కాపాడాలనే ఉద్దేశంతో నిరుపేదలైన ప్రజల అవసరాలకు ఇందిరమ్మ ఇండ్లకు అతి తక్కువ ధరలో పేదలకు అందుబాటులో ఇసుకను అందిస్తున్నట్లు తెలిపారు. మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించకుండా పేదలను ఆదుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మండల యూత్ నాయకులు గంగిస్వామి, రాజశేఖర్, సోషల్ మీడియా శంకర్, ఏ ఎం సి డైరెక్టర్లు ఏ ప్రభాకర్, కె బాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పంతం సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు అంజా గౌడ్, మోహన్ నాయక్, రావర్తి బాబు, వంశీ, అజ్మీర భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు నుస్రతుల్లా హుస్సేన్,లక్ష్మి నారాయణ గౌడ్, జంగం రాజులు, అక్కపల్లి బాలయ్య, లక్కం నాంపల్లి, బంగ్లా రాజు గౌడ్, టేకుమల్ల ప్రవీణ్, తాజుద్దీన్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు జరగడం లేదంటూ రైతుల ధర్నా

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో వడ్ల కొనుగోలు జరగడం లేదంటూ సిరిసిల్ల సిద్దిపేట ప్రధాన రహదారి పై రైతులు బైఠాయించి ధర్నాకు దిగారు.రోజులు గడుస్తున్న కాంటా పెడతలేరని రైతులు మండిపడ్డారు.వడ్ల కొనుగోలు విషయంలో జాప్యం జరుగుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ధర్నా స్థలానికి ప్రొబేషనరీ ఎస్సై వినిత రెడ్డి చేరుకొని వడ్ల కొనుగోలు సకాలంలో జరిగేలా చూస్తామని,పై అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తెలియజేస్తామని రైతులకు సర్ది చెప్పారు.దీంతో రైతులు ధర్నా విరమించారు.రైతుల ధర్నాతో రోడ్డు పై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. .



## 10 వ తరగతి ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు సన్మానం

ముస్తాబాద్, ప్రభాత వార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహిని కుంట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదివి ఉన్నత విద్య వివిధ పాఠశాలల్లో చదివి పదవ తరగతి పరీక్ష ఫలితాలల్లో సాధించిన విద్యార్థులకు సన్మానించి అభినందించిన. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు పల్లాటి అరుణ్ కుమార్ 579,లిఖిత 564, అక్షి త 564 ,అనుపమ 563, జై వైష్ణవి 548,శ్రీనిధి 538, అక్షయ 535, రామ్ చరణ్ తేజ 530, సాయి చరణ్ 522, చరణ్య 506, అక్షయ, 490, హరికృష్ణ 487, పదో తరగతి పరీక్షల్లో రాణించిన విద్యార్థులు మరియు ఇంటర్ ఎంసెట్ లో స్టేట్ 5000 వేల ర్యాంకు సాధించిన బిల్లం సాయి చరణ్యకు ఇంటర్ 1st ఇయర్ బి హేమంత్ 465/470 మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానించిన మాజీ రైతుబంధు అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల గోపాల్ రావు ఈ కార్యక్రమంలో మోహినికుంట మాజీ సర్పంచ్ కల్వకుంట్ల వనజ ఉప సర్పంచ్ నారాయణోజ్ సంధ్య బి ఆర్ ఎస్ పార్టీ ముస్తాబాద్ మండల ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాసరావు ,మోహినికుంట బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎన్ సతీష్ , ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు,శోభ మేడం, బాపురెడ్డి , ఉపాధ్యాయులు లక్ష్మణ్ గౌడ్ , దేవేందర్ రావు, అంజిరెడ్డి, హసీనా మేడం,గిరీష మేడం, మోహినికుంట పాఠశాల చైర్మన్లు మెరుగు జయ శ్రీ, స్రవంతి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన 20242025 ఆర్థిక సంవత్సరం నాలుగో విడత సామజిక తనిఖి

,,వీర్నపల్లి ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రోజు 4వ నల్గొవ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించడం జరిగింది. ఇట్టి ప్రజా వేదికకు ప్రిసైడింగ్ అధికారిగా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి హాజరై నిర్ణయాలు తీసుకున్నారు. ఇట్టి సామాజిక తనిఖీలో 20242025 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సమందించిన పనులలో భాగంగా 4 కోట్ల రూపాయల పనులకు తనిఖీ నిర్వహించగా మండలం మొత్తం రూ.17006/ రికవరి జరిమాన రూ.4000/ మొత్తం 21006/ క్షేత్ర సహాయకులు/ పంచాయతీ కార్యదర్శిలు/ సాంకేతిక సహాయకులు కు రికవరికి ఆదేశించారు.ఇకమీదట ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులలో క్షేత్రస్థాయిలో పనులు నిర్వహించే వారు ఏ లాంటి పొరపాట్లు చేయవద్దని సిబ్బందిని హెచ్చరించనైనది. ఇట్టి ప్రజా వేదికకు ఏ ఎం సి చైర్మన్ లకావత్ రాములు నాయక్,ఎంపిడిఓ. అబ్దుల్ వాజీద్, విజిలెన్స్ మేనేజర్ అరుణ్,క్వాసి నవీన్ కుమార్,పంచాయతీ రాజ్ ఏ ఇ శ్రీనివాస్, ఒంబుడస్మాన్ రాకేష్,డి ఆర్ డి ఏ ఏంచేర్ పర్సన్ అర్షద్ పాషా ,ఎపిఓ శ్రీహరి,ఎస్ ఆర్ పి బాలు నాయక్,డి ఆర్ పి రవి కుమార్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీరా రాజు, రాజేల్లయ్య, దేవేందర్, సిబ్బంది,సామాజిక తనిఖీ సిబ్బంది, మండల అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర సహాయకులు, మెట్లు,ఉపాధి హామీ కూలీలు, ప్రజలు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఇల్లంతకుంట, ప్రభాత వార్త:

పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన మృతుడు శ్రావనపెల్లి లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కేతిరెడ్డి నవీన్ రెడ్డి మంగళ వారం ఆర్థిక సాయం చేశారు. లక్ష్మణ్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శిం చారు.అనం తరం 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటానని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గన్నేరపు నర్సయ్య,పసుల నర్సయ్య,గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పసుల నరేష్, కేతిరెడ్డి శరత్ రెడ్డి,అంతగిరి కేశవులు,అంతగిరి రాజు,బట్టు అనిల్,బంగారి రాజు,కాసుపాక శ్రీను,శనిగరం బాలయ్య,కొంరయ్య,పసుల భూమేశ్,శ్రావనపెల్లి ప్రవీణ్ పాల్గొన్నారు.

## వార్త ఎఫెక్ట్
## హోంగార్డుల బదిలీల కోసం దర్బార్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న హోంగార్డుల బదిలీల్లో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారని వార్త వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే.. రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత జిల్లాల పునర్విభజన సమయంలో జిల్లాల వారిగా హోంగార్డులను కేటాయించారు. కరీంనగర్ నుండి కొత్తగా ఏర్పడిన జిల్లాలకు బదిలీపై వెళ్లిన హోంగార్డులకు గత 9 సంవత్సరాలుగా బదిలీలు జరగలేదని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. వారి అభ్యర్థన మేరకు త్వరలో బదిలీలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. బదిలీలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ఇందుకోసం పోలీస్ కమిషనర్ అధ్యక్షతన ఇద్దరు ఏసీపీలు, ఏవో మరియు ఒక రిజర్వ్ ఇన్స్పెక్టర్‌తో కూడిన కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కరీంనగర్‌కు 300 మంది హోంగార్డుల సంఖ్య కేటాయించబడిందని ఆయన తెలిపారు. జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట, హన్మకొండ, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు బదిలీలు జరగనున్నాయని ఆయన వెల్లడించారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా బదిలీలు నిర్వహిస్తామని గౌస్ ఆలం స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏటా హోంగార్డుల బదిలీలు చేపట్టాల్సి ఉండగా, గత కొంతకాలంగా అవి నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో గతంలో బదిలీ పై వెళ్లిన వారి అభ్యర్థన మేరకు బదిలీలు జరగనున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో ముని రామయ్య ఏసిపి లు మాధవి, శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ , సురేష్ లతో పాటు హోమ్ గార్డులు పాల్గొన్నారు.



## గూడూరులో ఈనెల 19న అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం, శ్రీ అభయాంజనేయస్వామి నవగ్రహ ధ్వజస్తంభ స్థిర యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం మూడు రోజులపాటు జరుగుతుంది. ఈ కార్యక్రమం ఈనెల 17 నుండి 19 వరకు వరకు కొనసాగుతుంది. మూడు రోజుల పాటు వేద పండితులు మంత్రోచ్ఛరణలతో పూజలు నిర్వహిస్తారు. చివరి రోజు సోమవారం హోమం నిర్వహించి, ఆ తర్వాత అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ప్రతిష్ఠాచార్యులు వీరశైవ ఆగమ పండితులు పురోహిత రత్న భిరుదాంకితులు మఠం విజయ్ కుమార్ స్వామి, గిరిమఠం సంపత్ కుమార్ స్వామి లచే జరుగుతుంది. అనంతరం అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతిష్ఠాచార్యులు, ఆంజనేయ స్వామి భక్తులు కోరారు.



## ఈనెల 20 నుండి ప్రైవేట్ పాఠశాలల బస్సులకు ఫిట్ నెస్
### -- ఎంవిఐ కంచి వేణు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ డివిజన్ ప్రాంతంలోని ప్రైవేటు పాఠశాలల బస్సులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ నెల 20 నుండి ఫిట్ నెస్ లు ఇవ్వబడునని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. మంగళవారం హుజురాబాద్ కెసి క్యాంపు లోని ఎంవిఐ కార్యాలయంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ వాహనాలను ఫిట్ నెస్ కు సిద్ధం చేయాలని, ఎలాంటి లోపాలున్నా ఫిట్ నెస్ జరగదని అన్నారు. ఈ నెల 20 నుండి ఫిట్ నెస్ కు తమ వాహనాలను పంపించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవ రెడ్డి, హుజురాబాద్ అధ్యక్షులు వకులాభరణం వెంకటేశ్వర్లు, జమ్మికుంట అధ్యక్షులు సంపత్ రావు, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ముసిపట్ల తిరుపతి రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బి. రాజ్ కుమార్, పొరెడ్డి రవీందర్ రెడ్డి, దాసరి కోటేశ్వర్, సునీల్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 17న
## శ్రీరామ హనుమాన్ శోభాయాత్ర

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల 17న శనివారం సాయంత్రం 5 నుండి శ్రీ రామ హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమం పంచముఖ హనుమాన్ దేవస్థానం నుండి ప్రారంభమై స్థానిక విశ్వేశ్వర దేవాలయం (బొమ్మల గుడి )వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఒగ్గుడోల ప్రదర్శన, అంజలి డాన్స్ అకాడమీ వారిచే భరతనాట్యాలు, మహిళలచే కోలాటాలు, మహిళచే బ్యాండు వాయిద్యాలు కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గాంధీ చౌరస్తాలో స్వామిజీలు ప్రవచనం ఉంటుందని తెలిపారు. శోభయాత్ర అనంతరం హనుమాన్ మాలధారణ స్వాములకు అల్పాహారం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల జమ్మికుంట లో నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సముద్రాల ప్రసాద్ ఆచార్యులు, కపర్తి శర్మ, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, సంపెల్లి సంపత్ రావు, సొమల ప్రతాపరెడ్డి, మునిగంటి ప్రకాష్ రెడ్డి, ఆకుల రాజయ్య, బచ్చు శివన్న, పంతాటి రవీందర్, పొనగంటి రవికుమార్ (పీజేఆర్), ఉడుగుల మహేందర్, కొండ్ల నగేష్, మర్రి అవినాష్, నంద మహేందర్, కైలాస కొట్టి గణేష్, ఎగ్గెని చందు, యమసాని సమ్మయ్య, దాసరి రవీందర్, బుర్ర శివయ్య, ఎక్కటి శ్రీధర్, ఎక్కటి శ్రీనివాస్, గుడ్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సిబియస్ఇ 10,12వ తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం
### జాతీయస్థాయి అత్యుత్తమ మార్కులు
### అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

సంచలన ఫలితాలకు నిర్వచనం అల్ఫోర్స్ విద్యా సంస్థలని, చక్కటి ప్రణాళికలతో అత్యుత్తమ ఫలితాలను సాధించడం అల్ఫోర్స్ కే సాధ్యమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రెనిటాట్స్ ప్రాంగణంలో ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు. కొత్తపల్లి అల్ఫోర్స్ హై స్కూల్ (సి.బి.యస్.ఇ)కి చెందినటువంటి విద్యార్థులు సి.బి.యస్.ఇ. 10వ తరగతి, 12వ తరగతి ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అల్ఫోర్స్ హైస్కూల్ ఆరంభం నాటి నుండి జాతీయ స్థాయి మార్కులతో అత్యుత్తమ ఫలితాలను సాధించడమే కాకుండా అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఈ సంవత్సరం సైతం జాతీయ స్థాయిలో ప్రభావితం చేసే విధంగా మార్కులు సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. ఇప్పటి వరకు ప్రకటింపబడిన వివిధ పరీక్షల ఫలితాల్లో అల్ఫోర్స్ ఉత్తమ స్థానంలో ఉన్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఆరంభం నుండి ఘన విజయాల పరంపరను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దిక్సూచిగా నిలుస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం మరింత ఉత్సాహాన్ని పెంపొందించుకొని, ఆదర్శనీయంగా కొనసాగుతామని తెలిపారు. 10వ తరగతి ఫలితాలు: 500 మార్కులకు మార్కులకు గాను మహ్మోహ్మద్ షాజ్నైన్ తబాసుమ్ జాతీయ స్థాయిలో 99.4 శాతంతో 497 మార్కులు సాధిండమే కాకుండా జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిల్వడం చాలా చారిత్రాత్మకమని తెలిపారు. ఎం.సుచీత్ రెడ్డి 98.6 శాతం493 మార్కులు, జె.సుప్రభ 98.4(492), ఆర్.వేదిక, టి.హార్షిని, 98.2(491),డి.హర్షిత్, 489 మార్కులు, బి.ఆక్రుతి, సిహెచ్ అనీష్ కుమార్, రయానుద్దీన్ 488, ఎ.నక్షత్ర, పి.శ్రీవర్షిత, కె.నక్షత్ర రెడ్డి 486,ఎస్. శాలిని, అబ్దుల్ రఫే 484,డి.వివే డి.వివేక్ 483,టి. హార్షవర్ధన్,ఇ.ప్రనీత్ రెడ్డి 482,ఆర్య, కె. విస్వజ , రెడ్డి 481,రమేసా ఫాతీమా, టి.అభిరామ్ రెడ్డి 480 మార్కులు సాధించి ముందంజలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకోవడం చాలా స్ఫూర్తి దాయకమని తెలిపారు. 12వ తరగతి ఫలితాలు: 500 మార్కులకు గానువి.సంజీత రెడ్డి 96.4 శాతంతో 482 మార్కులు, ఎన్. అనిరుడ్ సాయి 96.4(482), వి.శశాంక్ రెడ్డి 95.6(478), జె.వమీకా 94.6(473),జె.వమీకా 94.6(473), వి.శశాంక్ రెడ్డి 95.6(478), ఇ.మృనాలిని 94.6(473),అబ్దుల్ హాక్ 92.2 (461), టి.సాయి విఘ్నేష్ 92.2(461),డి.శ్రీహాన్ కౌశిక్, 92(460),ఎన్. మైత్రేయి 91.2 శాతం 456మార్కులు సాధించి అత్యుత్తమ స్థానంలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొని ధీటుగా నిలిచారని తెలిపారు. స్ఫూర్తిదాయకంగా విద్యార్థులు 10వ తరగతిలో అత్యధిక సంఖ్యలో 90శాతం మార్కులు సాధించారన్నారు. 12వ తరగతి ఫలితాల్లో 13 మంది విద్యార్థులు 90శాతం మార్కులు సాధించడం చాలా చారిత్రాత్మ విజయమని కొనియాడారు. ఆరంభం నుండి ఘన విజయాల పరంపర కొనసాగింపుకు అహర్నిషలు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి, సహకారం అందిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.








కరీంనగర్ వార్త

# భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ పమేలా సత్పతి భూభారతి రెవెన్యూ సదస్సుల పరిశీల

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లాలోని పైలట్ మండలం సైదాపూర్ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామపంచాయతీ భవనంలో, బొమ్మకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు. రైతులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూభారతి చట్టంపై రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు భూ సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైదాపూర్ లోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20 వ తేదీ వరకు సదస్సులు పూర్తయ్యాక, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని వేరుగా నమోదు చేసి రెవెన్యూ సదస్సులో ముగిసేలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మీ సేవా, ఆన్లైన్లో నమోదు చేయాల్సిన అవసరం ఉంటే రైతులకు సహకరించి నమోదు అయ్యేట్టుగా చూడాలని తెలిపారు. సదస్సులో హుజూరాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహసిల్దార్లు కనకయ్య, శ్రీనివాస్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి కార్పస్ ఫండ్ అందజేత

*కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త:*

జిల్లా పోలీసు శాఖ లో పనిచేస్తు అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ జి. రాజిరెడ్డి కుటుంబానికి సిపి గౌస్ ఆలం మంగళవారం కార్పస్ ఫండ్ చెక్కును అందజేశారు. రామడుగు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి కరీంనగర్ కమిషనరేట్‌లోని ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తూ గత డిసెంబర్ నెలలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, రాజిరెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్పస్ ఫండ్ ద్వారా మంజూరైన ఈ ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి కొంతైనా ఊరట కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి సెక్షన్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, బి సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు. మృతి చెందిన రాజిరెడ్డి భార్య వజ్రమ్మకు కమిషనర్ స్వయంగా చెక్కును అందజేశారు. ఈ విషాద సమయంలో పోలీస్ శాఖ తమకు అండగా నిలవడం పట్ల వజ్రమ్మ కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రధాన రహదారులకు మరమ్మత్తులు చేపట్టకుంటే పాదయాత్రకు బీజేపీ సిద్ధం..

### బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి...

*మానకొండూర్, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని, మానకొండూర్ మండలంలో గుంతలు గుంతలు గా మారిన ప్రధాన రహదారులను వారం రోజుల్లో మరమ్మతుల నిర్మాణ పనులు చేపట్టకుంటే బిజెపి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని మానకొండూరు మండల బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి మంగళవారం ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మానకొండూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రధాన రహదారుల ను మరమ్మత్తులు చేపడతామని ఇచ్చిన హామీ నెరవేర్చకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజా సమస్యలను, రహదారులు మరమ్మత్తులను చేపట్టకుంటేనే ప్రజలు గద్దదించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రజా సమస్యలను పరిష్కరించకుంటే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై మండలంలోని ప్రతి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టి ప్రజల్లో చైతన్యం కల్పిస్తామన్నారు. లక్ష్మీ ్రపూర్ నుండి లింగాపూర్ వరకు, పచ్చునూర్ నుండి మద్దికుంట కొండపలకల నుండి గంగిపల్లి, చెంజర్ల గ్రామాల వరకు, అలాగే లలితాపూర్ నుండి దేవంపల్లి, అన్నారం నుండి ఈదలగట్టపల్లి, రంగపేట నుండి కెల్లెడు, అలాగే రంగపేట నుండి వెల్ది వరకు రహదారులన్నీ తక్షణమే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రధాన రహదారులన్నీ గుంతలు గుంతలుగా ఏర్ప డడంతో ప్రజలు, ప్రయాణికులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.



## ఆరోగ్య మహిళతో మెరుగైన సేవలు..

### వెల్ది పీహెచ్సీ ఇన్చార్జి డాక్టర్. వెంకటేష్..

*మానకొండూర్,ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల కోసం ఆరోగ్య మహిళ కార్యక్రమం అమలు చేస్తుందని, ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ప్రతి పల్లెలో మెరుగైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మహిళలు సద్వినియోగం



చేసుకోవాలని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్చార్జి డాక్టర్. వెంకటేష్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వెల్ది గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మహిళలకు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్. వెంకటేశం మాట్లాడుతూ.. మహిళలు ఆరోగ్యం పట్ల నిరక్ష ్యం వహించవద్దని, తక్షణమే వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. అనారోగ్యాన్ని ముందుగా గుర్తిస్తే ఎంతటి రోగానైనా మందుల ద్వారా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. దివ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, ఏఎన్ఎంలు సుమతి, శిరీష, స్వప్న, ఆశ వర్కర్లు ఎం. భాగ్యలక్ష్మి ్మ, ఏ. భాగ్య, జి,అంజలి, మహిళలు పాల్గొన్నారు.

## భూ సేకరణ సమస్యలు త్వరితగతన పరిష్కరించాలి కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. భారత జాతీయ రహదారి సంస్థ ప్రాజెక్ట్ సంచాలకులు దుర్గాప్రసాద్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ తో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం భూసేకరణ సమస్యలపై సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గురించి చర్చించారు. ఇదివరకే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సేకరణ విషయంలో అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి సేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూమిని భారత జాతీయ రహదారి సంస్థకు స్వాధీనం చేయాలని సూచించారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.



# తడగొండ వెంకన్న రథోత్సవం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో రథోత్సవం కన్నులపండుగలా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో



హాజరై నైవేద్యాలు నవర్పించారు. శ్రీనివాసా, హనుమాన్ దీక్షా స్వాములు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

# పిసిసి అధ్యక్షుడు కుల రాజకీయాలు చేయడం సరికాదు.. మాజీ జెడ్పిటిసి శ్యాం.

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ గాంధీభవన్‌లో ఈటల రాజేందర్ గురించి ఏ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని, రెడ్డి కులమా..? ముదిరాజ్ కులమా..? అని మాట్లాడడం సిగ్గుచేటని మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యాం మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి శ్యాం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జగ్గారెడినడ పరుష పదజాలంతో ఈటల రాజేందర్‌ను విమర్శించినప్పుడు పిసిసి అధ్యక్షులు జగ్గారెడ్డిని మందలించడం మానేసి, ప్రజా నాయకుడు ఈటల రాజేందర్ కులంపై విమర్శలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజాపాలనను పక్కనపెట్టి కులాలతో రాజకీయం చేయడం కాంగ్రెస్ పార్టీకి అనావాయితీగా వస్తుందని శ్యాం ఎద్దేవ చేసారు. సమైక్యవాది జగ్గారెడ్డి తెలంగాణ ఉద్యమ నాయకులపైన ఆనాడు దాడులు



చేయించడమే కాకుండా సమైక్యరాగం పాడిన తెలంగాణ ద్రోహి అని ఆయన గుర్తు చేసారు. ప్రజాపక్షపాతి నాయకుడైన ఈటల రాజేందర్‌పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. బిసి, ముదిరాజ్ కులానికి చెందిన ఈటల రాజేందర్ కులం గురించి మాట్లాడడం పిసిసి అధ్యక్షులకు తగదని శ్యాం అన్నారు. ఆనాడు తెలంగాణ కోసం కొట్లాడితేనే నేడు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నాడన్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పక గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## -- జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ హెచ్చరించారు. కమలాపూర్ రైతు వేదిక యందు ఎరువులు, పురుగుమందులు, విత్తనాల డీలర్లకు మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. రవీందర్ సింగ్, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్‌కుమార్, వ్యవసాయ అధికారి కమలాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల చట్టాలు, నిబంధనల గురించి మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ వివరించారు. డీలర్లు వారి స్టాక్ నిల్వలను ప్రతి నెల మొదటి వారంలో ఆన్‌లైన్ లో నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు తీసుకొచ్చి అమ్మిన, దొంగతనంగా రాత్రివేళలో విత్తనాలు అమ్మిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విత్తన పురుగుమందుల ఎరువుల డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు నూక సాంబమూర్తి, ఉపాధ్యక్షులు కిషోర్, ఇతర డీలర్లు సాంబశివుడు, గట్టు నారాయణ, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ అనుబంధ పనులకు ఉపాధి హామీ పథకం కింద దరఖాస్తులు ఆహ్వానం

## -- ఎంపిడివో బాబు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలోని రైతు సోదరులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ అనుబంధమైన వ్యక్తిగత పనులు ప్రభుత్వ నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో బాబు కోరారు. పండ్ల తోటల పెంపకం కింద మామిడి, నిమ్మ, బత్తాయి, జీడిమామిడి, జామ, సీతాఫలం, సపోటా, ఆయిల్ పామ్, అల్లనేరడి, ఆపిల్ బేర్, దానిమ్మ, మునగ, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్ వంటి తోటల పెంపకం మరియు గట్లపై అల్లనేరడి, కొబ్బరి, సీతాఫలం, జామ, కరోండా వంటి పండ్ల మొక్కలు పెంచుకోవచ్చునని ఆయన తెలిపారు. దీనికిగాను విద్యుత్, నీటి సౌకర్యం ఉన్న సన్న/ చిన్నకారు రైతులు గ్రామపంచాయతీ కార్యాలయంలో గాని, మండల పరిషత్ కార్యాలయంలో గాని, క్రింది



తెలుపబడిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలని మారు కోరారు. సన్న/చిన్నకారు రైతుల ధృవీకరణ పత్రం, భూమి సంబంధిత పత్రాలు లేదా పట్టా పాస్ బుక్, ఉపాధి హామీ కార్డు, గ్రామ పంచాయతీ తీర్మానం బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ కార్డు, లను జత చేసి దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. ఈ పథకం కింద ఉపాధి హామీ కూలీలతో గుంతలు తవ్వించడం, మొక్కల ఖర్చు, అంతర పంటల నిర్వహణ ఖర్చులు, ఎరువుల ఖర్చులు, ప్రతినెల నీటి నిర్వహణ ఖర్చులు కూడా చెల్లించబడతాయి. ఆసక్తి గల లబ్ధిదారులు 20వ తేదీ లోపు గ్రామ పంచాయతీ లేదా మండల పరిషత్ కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించాలని ఎంపిడివో బాబు కోరారు.

# ఊయల పథకాన్ని వినియోగించుకోవాలి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

సమాజంలో చెత్తబుట్టలో, ముళ్ళ పొదల్లో పుట్టిన పిల్లలను పార వేయకుండా ఉండేందుకు ప్రభుత్వం నూతనంగా ఊయల కార్యక్రమం చేపట్టిందని, ఈ పథకాన్ని వినియోగించుకోవాలని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఊయల (క్రెడిల్ బేబి రిసెప్షన్ సెంటర్) పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ... అనాథ శిశువులకు ప్రభుత్వం అభయమిస్తుందని, పసి పిల్లల ప్రాణాలకు భరోసా కల్పిస్తుందని, పురిటి బిడ్డలను ముళ్ళ పొదలు, చెత్తకుండీల పాలు చేసేవారు కాస్త మానవత్వంతో ఆలోచించి ఊయల పథకాన్ని వినియోగించుకోవాలని అన్నారు. పసిబిడ్డలను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా ఊయలలో వేస్తే ప్రభుత్వమే వారిని బాధ్యతగా పెంచుతుందని, పిల్లలను నేరుగా నిర్వాహకులకు అప్పగించాలనుకునే వారు 9490881098 నంబర్ ను సంప్రదించాలని ఊయల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య, డబ్ల్యూఓ సరస్వతి, ఆర్ఎంఓ డాక్టర్ సుధాకర్ రావు, హుజురాబాద్ సిడిపిఓ మరాఠీ సుగుణ, డిసిపిఓ పర్వీన్, శాంత, తిరుపతి, సంపత్, తేజస్వి, రమేష్, రాజేష్, రమేష్, సూపర్ వైజర్లు రాజశ్రీ, పద్మ, సూపరిండెంట్ రాజేందర్ రెడ్డి, పంజాల ప్రతాప్ గౌడ్, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




# అవగాహన లోపంతో నవజాత శిశువుకు ముప్పు

## -- వైద్యుల చొరవతో ప్రాణాలతో కాపాడిన వైద్య సిబ్బంది

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ గ్రామానికి చెందిన రాపెల్లి సంధ్యారాణి హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో తొమ్మిది రోజుల క్రితం ప్రసవించింది. అవగాహన లోపంతో ఆమెకు జన్మించిన కుమారుడికి సబ్బుతో స్నానం చేయించడంతో ముక్కులోకి సబ్బు నీళ్లు వెళ్లి, బాబుకు ఊపిరి ఆడకపోవడం మొదలైంది. వెంటనే కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చిన తర్వాత డాక్టర్ వరుణ్ మాధవ్ ఆధ్వర్యంలో నర్సింగ్ ఆఫీసర్లు స్వప్న, అనిత, కళ్యాణిలు కలిసి సకాలంలో చికిత్స అందించారు. వారు బాబు ముక్కులో పైపు వేసి, ఆస్పిరేషన్ ద్వారా సబ్బు నీటిని బయటకు తీశారు. దీంతో బాబు ఏడుపు మొదలుపెట్టాడు, అతని ప్రాణాలు కాపాడారు. ఆ కుటుంబం వైద్యులకు, నర్సింగ్ ఆఫీసర్లకు కృతజ్ఞతలు తెలిపారు.




# మాజీ మంత్రి, ఎంపి ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

సిఎం రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి, ఎంపి ఈటల రాజేందర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం హుజురాబాద్ పట్టణంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఎంపి ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తొలి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఆయన నిర్వహించిన బాధ్యతల వల్ల నేడు




అనుభవిస్తున్న తెలంగాణ ప్రజల గోస వారికే చెందుతుందని అన్నారు. కేసీఆర్ పై యుద్ధం చేస్తానని చెప్పి ఆలయ భూములను ఆక్రమించిన కేసులో ఎక్కడ జైల్లోకి వెళ్లాల్సి వస్తుందని భారతీయ జనతా పార్టీలోకి మారాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం మానుకొని, తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులపై గట్టిగా మాట్లాడి దమ్ము ధైర్యం ఉంటే నిధులు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్, యూత్ మండల ఉపాధ్యక్షులు మేకల రాజ్ కుమార్, చల్లురి విష్ణు వర్ధన్, సంపంగి అరుణ్, ప్రధాన కార్యదర్శి పంజాల రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు గోస్కుల మధుకర్, బన్ని, సంపత్, ఏనుగుల బన్ని, కృష్ణంరాజు, సాయి, అజయ్, ప్రదీప్, జాన్సన్, సాయి, హర్ష, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులు మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి

## సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



మే 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతంకై ప్రచారంలో భాగంగా సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో 2ఎ గని వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు ఐఎఫ్‌టియు రామగుండం రీజియన్ కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నారాయణ, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, టిఎస్‌యుఎస్ నాయకులు ఫయాజ్ బేగ్, టిఎన్‌టియుసి నాయకులు ఎస్.రవీందర్‌లు మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు కట్టు బానిసలను చేసే నాలుగు లేబర్ కోడ్‌లు మాకొద్దంటూ కార్మిక చట్టాల జోలికి వస్తే ఐక్య పోరాటాలతో కార్పొరేట్ విధానాలను పాతాళానికి తొక్కి పెడతామని, కార్మిక వర్గం ఐక్యతతో చేసే ఐక్య పోరాటాలలో కార్మికులంతా భాగస్వాములు కావాలన్నారు. పాలకుల విధానాలను మార్చుకోకుంటే పాలకులనే మార్చే శక్తి కార్మిక వర్గానికి ఉందని, గత పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చే ప్రభుత్వ విధానాన్ని గత పోరాటాల వారసత్వం స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడి కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం ఈ సమ్మె ప్రచారంలో భాగంగా జరిగిన గేట్ మీటింగ్‌లో నాయకులు ఈ.నరేష్, ఐ.రాజేశం, ఎస్.ప్రసాద్, ఎం.కొముురయ్య, ఎడ్ల రవికుమార్, సంపత్, సత్యం, ఆర్.సంజీవ్, గుజ్జుల స్వామి, శంకరయ్య, సంతోష్, రాజబాబు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మె కేంద్రానికి చెంప పెట్టవ్వాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మె కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెంప పెట్టవ్వాలని సింగరేణి జెఎసి సంఘాల నాయకులు ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, ఐఎన్‌టియుసి నాయకులు గుండేటి శ్రీనివాస్, సిఐటియు నాయకులు మెండే శ్రీనివాస్, టిబిజికెఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, ఐఎఫ్‌టియు నాయకులు కే.విశ్వనాథ్‌లు పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1 ఇంక్లైన్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని వారు ఆరోపించారు. దీని వల్ల ఇప్పుడు కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు హరించిపోతాయని వారు తెలిపారు. కార్మిక చట్టాల మార్పు వల్ల సింగరేణికి నూతన గనులు రావడం లేదని, పని గంటలు పెంచే అవకాశం ఉందని, సమ్మె చేసే హక్కు ఉండదని, నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల ఉన్న హక్కులు పోతాయని వారు పేర్కొన్నారు. సింగరేణిలో కొత్త గనులు వస్తనే మనుగడ కొనసాగుతుందని, ఉద్యోగ భద్రత ఉంటుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేసి నరేంద్రమోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు తదితర సంస్థలు పాల్గొంటున్నాయని, సింగరేణి కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు కూడా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. అదేవిధంగా సింగరేణికి చెందిన సమస్యలను కూడా సమ్మె నోటీసులో పేర్కొంటూ యాజమాన్యంకు నోటీసు అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సమ్మెలో పాల్గొనద్దని బిఎంఎస్ ప్రచారం చేయడం దుర్మార్గమైన చర్య అని వారు పేర్కొన్నారు. కార్మికుల శ్రమ దోపిడిని బడా పారిశ్రామిక సంస్థలకు మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని వారు విమర్శించారు. ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెఎసి సంఘాల నాయకులు కవ్వంపల్లి స్వామి, సంకె అశోక్, ఎంఎ.గౌస్, మానాల శ్రీనివాస్, నేరెళ్ళ తిరుపతి, కలవేణి రాజేష్, పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు, మేదరి సారయ్య, నరహరి రావు, ఆరెల్లి రాజమోళి, దాసరి సురేష్, వడ్డెపెల్లి శంకర్, ఎఐటియుసి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐహెచ్‌టిలో ప్రవేశం కొరకు దరఖాస్తు సమర్పించాలి

**చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే. విద్యా సాగర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జూన్ 5 లోపు ఐఐహెచ్‌టిలో ప్రవేశం కొరకు దరఖాస్తు సమర్పించాలని చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే. విద్యా సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం నందు మంజూరైన ఇండియన్ ఇన్నిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు మొదటి సంవత్సరం 202526 తెలంగాణ రాష్ట్రానికి 9 సీట్లు కేటాయించారని, చేనేత టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లమా కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అన్నారు. 202526 విద్యా సంవత్సరానికి ఇండియన్ ఇన్నిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐ.ఐ.హెచ్.టి) బరఘ నందు మూడు సంవత్సరాల హ్యాండ్లూమ్ టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్సు కు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు, 17 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన యువకులు తమ దరఖాస్తులను సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కరీంనగర్ కార్యాలయానికి జూన్ 5 లోపల సమర్పించాలని చేనేత జౌళి శాఖ ఉప సంచాలకులు కే. విద్యా సాగర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతులకు అందుబాటులో సబ్సిడీపై జీలగ విత్తనాలు

**-మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష**

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలోని రైతులకు సబ్సిడీపై పచ్చి రొట్ట (జీలుగు) విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష తెలిపారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జూలపల్లి నందు వెయ్యి బస్తాలు అందుబాటులో కలవు.ఒక్కో బస్తా 30 కిలోలు సబ్సిడీ మినహా రైతు చెల్లించాల్సిన ధర 2137.50 రూపాయలు. ఒక బస్తా రెండు ఎకరాలకు సరిపోతుందని కావలసిన రైతులు తమ యొక్క పట్టాదారు పాసుబుక్,ఆధార్ కార్డు జిరాక్స్ లతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జూలపల్లి నందు సంప్రదించి తీసుకోగలరు.

## ప్రపంచానికి జ్ఞానాన్ని అందించారు

**మాదిగ లాయర్స్ ఫెడరేషన్,అధ్యక్షులు జూపాక వెంకట్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రపంచానికి జ్ఞానాన్ని అందిం చాలని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు జూపాక వెంకట్ అన్నారు. మంగళవారం గోదావరిఖని మానసిక వికలాం గులకు గౌత బుద్ధుడు పుట్టిన సందర్భంగా పండ్లు పంపించేసి ఆయన మాట్లాడారు. రాజవంశంలో పుట్టినప్పటికీ రాజ్యాన్ని వదిలి సర్వము త్యాగం చేశారని కొనియాడారు. దుఃఖంతో కూడిన చావు పుట్టుకల మర్మం ఏంటో తెలుసుకోవాలని అతి చిన్న వయసులోనే జ్ఞాన సముపార్జనకు బోధి చెట్టు కింద ఎంతో కాలం తపస్సు చేసి జ్ఞానోదయం పొందారన్నారు. గౌతమ బుద్ధుని బోధలు మరువ లేని వని అన్నారు. గౌతమ బుద్ధుని బోధనల గురించి వారి పుట్టుక ప్రత్యేకతను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ లాయర్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పెరిక మనోహర్, కోశాధికారి పులిపాక ప్రవీణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆసంపల్లి రవి, జాయింట్ సెక్రెటరీ ఇరుగురాల సంతోష్, కాదాశి శేఖర్, సభ్యులు గొర్రె రమేష్, విద్యార్థులు, ఆధ్యాపకులు, సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## ఖనిలో ఈ నెల 18న మెగా జాబ్ మేళా

**సింగరేణి ఆర్జీ I జిఎం డి.లలిత్ కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని కమ్యూనిటీ హాల్‌లో ఈ నెల 18న ఆర్జీ 1 ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నోబుల్!! ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ సొసైటీ హైదరాబాద్ వారి సౌజన్యంతో 100 కంపెనీలు ఈ జాబ్ మేళాను నిర్వహించేందుకు ముందుకు వచ్చాయని, ఇందులో ఐటి, హార్డ్ వేర్, రిటైల్, ఆసుపత్రి డ్యూటీ, సెక్యూరిటీ జాబ్స్‌ను భర్తీ చేసుకునేందకు ఆయా కంపెనీలో రిక్రూట్‌మెంట్ చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. కనీస అర్హతలు 7 నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు, 18 నుంచి 30 సంవత్సరాల లోపు అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనాలన తీఇసూచించారు. ఇందులో కొన్ని కంపెనీలు ఉచిత వసతి సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో ఉన్న యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు.

## ఖోఖో శిక్షణ శిబిరం ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో విద్యార్థిని, విద్యార్థుల కొరకు వేసవి నేపథ్యంలో ఖోఖో శిక్షణ శిబిరం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు భూషణవేణి రమేష్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, స్కిల్ డెవలప్మెంట్ స్కూళ్లు ప్రారంభించే ఉద్దేశంతో విద్యార్థిని విద్యార్థులు ఏ రంగంలో ప్రావీణ్యం కనబరిస్తే వారికి ఆ రంగంలో తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తుందని, రాబోయే కాలంలో క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహించి గ్రామీణ ప్రాంతంలో నుంచి మట్టిలో మాణిక్యాలను వెలుగులో తేవడానికి ఈ క్రీడా శిక్షణ శిబిరాలు దోహద పడుతాయని తెలిపారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజయ్య, మాజీ సర్పంచ్ తోట శంకర్, ఫుట్ బాల్ వైస్ ప్రెసిడెంట్ తాండ్ర శంకర్, కబడ్డీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వి.తిరుపతి రావు, శిక్షకులు పిట్ట భాస్కర్, ఖాజా షఫీయుద్దీన్ తదితరులున్నారు.

## ఈపి ఆపరేటర్ల రెస్ట్ షెల్టర్‌లో ఎసి పెట్టుకునేందుకు అనుమతులు ఇవ్వండి

**ఓసిపి 5 ప్రాజెక్టు మెనేజర్‌కు వినతి అందజేసిన ఈపి ఆపరేటర్లు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5లో ఈపి ఆపరేటర్‌ల రెస్ట్ షెల్టర్‌లో ఎసి ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని మంగళవారం ప్రాజెక్టు మెనేజర్‌కు రిలే సికి చెందిన ఈపి ఆపరేటర్‌లు వినతి పత్రం అందజేశారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా రెస్ట్ షెల్టర్‌లో ఫ్యాన్ గాలి వల్ల వడ గాలి రావడంతో ఆపరేటర్‌లు అస్వస్థతకు గురవుతున్నారని, ఎసిని తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకుంటామని, దీనికి సంబంధించిన అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, ఎఐటియుసి సీనియర్ నాయకులు గండి ప్రసాద్, రాయుడు శ్రీనివాస్, చింతపండు సత్యనారాయణ, రిలే సి ఈపి ఆపరేటర్స్ పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు రాజకీయ శక్తిగా ఎదగాలి

**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్**

గంగాధర,ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు రాజకీయాలను శాసించే శక్తిగా ఎదగాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ అన్నారు. మంగళవారం గంగాధర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే లో సుమారు 28 లక్షల మున్నూరు కాపులతో 18 తో బీసీల్లో మొదటి స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో 13.5 ఐదు శాతంగా పేర్కొంది. మొదటి స్థానంలో ఉన్న మున్నూరు కాపులను ఐదవ స్థానంలో ఉన్నట్లు చూపించిందన్ని పేర్కొన్నారు. గత కేసిఆర్ ప్రభుత్వం లో అన్ని కుల సంఘాలకు నిధులు కేటాయించిన అప్పటి ప్రభుత్వం మున్నూరు కాపులకు ఒక్క రూపాయి కేటాయించలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొసైటీని మాత్రమే ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ, గ్రామస్థాయి నుండి మున్నూరు కాపు సంఘాలను బలోపేతం చేయడంతో పాటు, గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు పూర్తి చేసి, రాష్ట్ర కమిటీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. మున్నూరు కాపుల బలాన్ని చాటడం ద్వారా మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసేలా, కార్పొరేషన్కు ప్రభుత్వాలు నిధులు కేటాయించేలా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ కన్వీనర్ మడ్లపల్లి శ్రీనివాస్, సంఘం రామడుగు మండల అధ్యక్షుడు పూదరి తిరుపతి, టిఎంకే జేయు రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల బుచ్చి రాములు, మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, సంఘం సభ్యులు మడ్లపల్లి గంగాధర్, మాడిశెట్టి జనార్ధన్, అమీరిశెట్టి భూమ్ రెడ్డి, గంట కిషన్, చిందం రమేష్, ఆకుల అంజయ్య, జారతి సత్తయ్య, సామంతుల శ్రీనివాస్, దొడ్ల ఎల్లారెడ్డి, చిరుత శ్రీనివాస్, ఆకుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యేలు

చొప్పదండి, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ మాజీ ఎంపీటీసీ కోమల్ల రాజేశం తండ్రి గత కొద్ది రోజుల కిందట మృతి చెందడంతో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చెన్నూరు శాసనసభ్యులు జి వివేక్ వెంకటస్వామి పరామర్శించారు ఆయనను ఓదార్చారు మృతి పట్ల తీవ్ర సంతాపం సానుభూతి తెలిపి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ నాయకులు పురం రాజేశం కునమల్ల రాజశేఖర్ తోడేటి విద్యాసాగర్ నల్లల అఖిల్ మా ఊరం రాములు పలువు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ గోవులకు గడ్డి కట్టల వితరణ

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి పట్ట ణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఉన్న గోవులకు గడ్డి కట్టలను విత్తరణంగా అందజేసి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు చొప్పదండి రమేష్ ఆలయ గోవులకు గడ్డి కట్టలను వితరణగా అందజేశారు ఈ కార్యక్రమంలో మంగళ పల్లె మల్లయ్య చిలుములలక్ష్మణ్ మంగళపల్లి అనిల్ కుమార్ ఆలయ గోవుల సంరక్షకులు కైరిమల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల ఎల్ఓసి అందజేత

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 13

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బాధితునికి ఆపన్నహస్తం అందించిన ఘటన మండల కేంద్రానికి చెందిన కుంచాల పుల్లయ్య కుమారుడు లక్ష్మణ్ రాజ్ అనారోగ్యానికి గురి కాగా నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు విషయం తెలుసుకున్న ఎంపీ వెంటనే వైద్యులతో మాట్లాడి తనకు అవసరమైన బ్రెయిన్ సర్జరీ కోసం రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి తన పిఎ ద్వారా అందుకు సంబంధించిన పత్రాన్ని బాధితుడి భార్య జ్యోతి కి మంగళవారం అందజేశారు

## అధీకృత దుకాణాల్లోనే విత్తనాలను కొనుగోలు చేయాలి

**జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా రైతులకు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో రైతులు బిల్లులతోపాటు రసీదులు పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ పేర్కొన్నారు.. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ రైతులకు పలు సూచనలు చేశారు లైసెన్స్ ఉన్న అధీకృత దుకాణాల్లోనే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన మొలక శాతం సరిగా ఉందో లేదో చూసుకోవాలిని విత్తన ప్యాకెట్లపై లాట్నంబర్ ప్యాకింగ్ తేదీ లేబుల్ తదితరాలను పరిశీలించాలని తెలిపారు కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు తప్పనిసరిగా తీసుకోవడం తో పాటు విత్తన ప్యాకెట్లపై క్యూఆర్ కోడ్ ని మొబైల్ స్కాన్ చేస్తే విత్తనాలకు సంబంధించిన పూర్తి వివరాలు అనేవి ఆన్లైన్లో ప్రత్యక్షం అవుతాయని నాటే కంటే ముందే కొన్ని విత్తనాలు తీసుకొని మొలక శాతం పరిశీలించాలన్నారు ముఖ్యంగా విత్తన సంచులు రసీదులను భద్రపరుచుకోవడం మంచిది అని తెలిసిన షాపులో విత్తనాలు కొంటే ఇంకా మంచిది తెలిపారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా జైలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్థ

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తమ సిబ్బందితో కలిసి సోమవారం రాత్రి గోవింద పల్లె చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బసంత్ ఠాకూర్ , తండ్రి: బల్ సింగ్ వయస్సు: 29 ,బస్తర్ ,ఛత్తీస్గఢ్ అను వ్యక్తి 550 ఎం జి/100 ఏం ఎల్ ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా , అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ముందు హాజరుపరుచగ అతనికి నాలుగు రోజులు జైలు శిక్ష విధించడం జరిగినదని స్ ఐ తెలిపారు ఈ సందర్భం ట్రాఫిక్ ఎస్.ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుందనీ, దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు.

## బట్ట సుధాకర్ ను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాలబ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని అరవింద్నగర్ లో బట్టు సుధాకర్ అనారోగ్యం తో ఉండగా వారి నివాసంలో కలిసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వారి వెంట. జగిత్యాల జిల్లా ఆర్టిఏ మెంబర్ , జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమటాల శ్రీనివాస్ శివ తదితర నాయకులు ఉన్నారు.

# చొప్పదండి వార్త



## ఎమ్మెల్యేను సన్మానించిన వాకర్స్ క్లబ్

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యమును వాకర్స్ క్లబ్ అధ్యక్షులు తాటిపల్లి అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఏమైనా కు ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కార్యాలయంలో వారు సన్మానించారు చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానానికి ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులను కేటాయించాలని కోరడంతో 18 లక్షల నిధులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కేటాయించడంతో వారు కృతజ్ఞత భావంతో సన్మానించారు ఈ నిధులు సరిపోవని మరికొన్ని నిధులు కేటాయించాలని క్లబ్ సభ్యులు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అధికార ప్రతినిధి కొట్టే అశోక్ వాకర్స్ క్లబ్ సభ్యులుదండె లింగన్న, దూస రాము, గుర్రం హన్మంతరెడ్డి, చీకట్ల కుమార్, గుర్రం రాజేందర్ రెడ్డి, మునిగాల చందూ, వల్లాల క్రిష్ణహరి, , యెలిగేటి సురేష్, దండె సత్యానంద్,కటకం మల్లిఖార్జున్, గుర్రం మల్లారెడ్డి, చంద్రారెడ్డి,యెలిగేటి నాగరాజు, మొలుమూరి రమేష్,బొల్లం సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ,ప్రభాతవార్త:



మండల పరిధిలోని చాకుంట గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం రూపా దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి మున్సిపల్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "చొప్పదండి ప్రీమియం లీగ్ 4 2025" క్రికెట్ టోర్నమెంట్‌కు బీజేపీ వైస్ ప్రెసిడెంట్ జిట్టా కుమార్ ఆధ్వర్యం లో 13 వార్డు క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు రాజిరెడ్డి సందీప్ క్రీడాకారులు మైపాల్, శ్రీరామ్, కన్నయ్య, ఇమ్రాన్, సాయి, శ్యామ్, వంశీ, ప్రశాంత్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ మూసివేతపై వధంతులు నమ్మవద్దు

**- శృంగేరి పీఠాధిపతుల అనుమతి తీసుకున్నాకే దర్శనాలను బీమేశ్వర ఆలయానికి మారుస్తాం**

**- వేములవాడ రాజన్న ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డి**

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనుల నేపథ్యంలో ఆలయ మూసివేతపై వధంతులు నమ్మవద్దని ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజన్న ఆలయాన్ని విస్తీర్ణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం శృంగేరి పీఠాధిపతుల వారి అనుమతులు తీసుకొని ఆలయ విస్తీర్ణం వారి సూచనలను మేరకు చేపడుతుందని తెలిపారు. అంతేగాకుండా వేములవాడ పట్టణ, రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల కోసం పట్టణ రోడ్లు విస్తీర్ణం చేసేందుకు 47కోట్లు, రాజన్న ఆలయ అభివృద్ధికి 76కోట్ల నిధులు, అన్నదాన భవన్ కోసం 35.25కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో తప్ప దేవస్థానం ఫండ్స్, భక్తుల కానుల కానీ ఏ ఒక్క రూపాయి కూడా ఆలయ విస్తీర్ణంకు వినియోగించడం లేదని స్పష్టం చేశారు. శృంగేరి పీఠాధిపతులు సూచించిన విధంగా ఆలయ అభివృద్ధిపై ఇప్పటికే అనేక



దఫాలు చర్చలు జరిగాయని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో బీమేశ్వర ఆలయంలో భక్తులకు అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించాకే అందరితో చర్చలు జరిపాకే దీనిపై స్పష్టతకు వచ్చి దర్శనాలను అక్కడకు మార్చడం జరుగుతుందని తెలిపారు. అప్పటి ఎలాంటి వధంతులను నమ్మవద్దని సూచించారు.

# రాజన్న ఆలయం మూసివేతపై నేడు వేములవాడ బంద్

**- బంద్‌ను విజయవంతం చేయాలని అఖిల పక్షం పిలుపు**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనుల కోసం భక్తుల దర్శనాలను నిలిపివేస్తూ ఇచ్చిన ప్రకటనను వ్యతిరేకిస్తూ నేడు వేములవాడ బంద్‌కు పిలుపునిచ్చారు. అభివృద్ధి పేరిట వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మూసివేయడాన్ని నిరసిస్తూ రాజన్న ఆలయ పరిరక్షణ సమితి ఈ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ తాము అభివృద్ధికి ఆటంకం కాదని, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ యథావిధిగా దర్శనాలు కొనసాగించాలని, ఆలయ విస్తీర్ణంలో పురాతన దేవాలయం తొలగించరాదని, ఆలయ అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలను, విశ్వాసాలను దెబ్బ తీస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఆలయ అభివృద్ధి కోసం వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, కంపార్ట్మెంట్లు పూర్తి చేయాలని, గర్భాలయంలో భక్తులు తక్కువ సమయం ఉంటారని, కోడెల క్యూలైన్, అభిషేక మండపాలు, శివ కల్యాణ వేదికలు నిర్మించాలని డిమాండ్ చేశారు. గత 60 సంవత్సరాలుగా



కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి దేవాలయం ఏ మాత్రం అభివృద్ధి చేశారో తెలుపాలని అన్నారు. దేవాలయాన్ని మూసివేస్తే వేల కుటుంబాలు రోడ్డున పడతాయని, రేపు జరిగే బంద్‌కు వర్తక, వాణిజ్య సంస్థలు సహకరించాలని కోరారు.

## ఎస్టీ విద్యార్థినీ, విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని మర్రిమడ్ల, ఎల్లారెడ్డిపేట ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాలలో 2025-26 విద్యా సంవత్సరంలో 11వ తరగతి కోసం అర్హులైన ప్రత్యేకంగా ఎస్టీ విద్యార్థినీ, విద్యార్థుల నుంచి ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రామ్ సూరజ్ యాదవ్ తెలిపారు. సిబిఎస్ సిలబస్‌తో నడిచే ఈ రెసిడెన్షియల్ పాఠశాలల్లో జెఇఇ, ఎన్ఇఇటి కోసం సిఓఇ ఫ్యాకల్టీ ద్వారా స్పెషల్ తరగతులు నిర్వహించబడతాయని, భవిష్యత్‌లో జరిగే అన్ని పోటీ పరీక్షలకి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15 నుంచి 17 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, 18వ తేదీన ఎల్లారెడ్డిపేట ఇఎంఆర్ఎస్‌లో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మరిమడ్ల కళాశాలలో ఎంపిసిలో అబ్బాయిలకు 9, అమ్మాయిలకు 15, బైపిసిలో అబ్బాయిలకు 13, అమ్మాయిలకు 15, కామర్స్‌లో అమ్మాయిలకు 11, దూమాల కళాశాల ఎంపిసిలో అమ్మాయిలకు 11, బైపిసిలో అమ్మాయిలకు 07, కామర్స్‌లో అమ్మాయిలకు11 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 8955662840 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

స్థానిక పోలీస్ స్టేషన్ లో విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.సోమవారం నర్సక్కపేట గ్రామానికి చెందిన దరఖాస్తుదారుని వెంబడి అదే గ్రామానికి చెందిన బోళ్ల బాల్ రెడ్డి మద్యం మత్తులో వచ్చి పోలీస్ స్టేషన్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించినట్లు తెలిపారు. అతనికి డ్రంకెన్ డ్రైవ్ పరీక్ష నిర్వహించగా 142/100 మి లీ వచ్చిందన్నారు. బాల్ రెడ్డి పై గతములో పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు నమోదు అయినట్లు సూచించారు. పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తే కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ ఐ హెచ్చరించారు.

## లో వోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్

కొనరావుపేట, ప్రభాతవార్త:



లో వోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి తెలిపారు. కొనరావుపేట మండలంలోని మల్కాపేట గ్రామంలో విద్యుత్ సరఫరా సరిగ్గా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని దృష్టికి రావడంతో నూతనంగా 100 కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సెస్ ఎఇ దివ్య, లైన్ ఇన్‌స్పెక్టర్ వైకుంఠం, గ్రామ రైతులు పుట్టయ్య, పర్శ రాములు, లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, పోష మల్లయ్య, దేవయ్య, సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసి ప్రభుత్వ విప్

**- వేములవాడ రాజన్న, పట్టణ అభివృద్ధిపై చర్చించిన ఎమ్మెల్యే**

వేములవాడ, ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హైదరాబాద్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధిపై, పట్టణ అభివృద్ధిపై, అదేవిధంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై సిఎంతో చర్చించారు. ఆలయ అభివృద్ధికై శృంగేరి పీఠం వెళ్లి ఇటీవల వెళ్లి అనుమతులు తీసుకొని రావడం జరిగిందని, త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలిపారు. త్వరితగతిన పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సూచించారు.

# వేములవాడ వార్త

## రైతుల ధాన్యంలో కోతలు విధించవద్దు

**మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య**

చందుర్తి మే 13 ప్రభాతవార్త:



రైతులు పండించిన వరి ధాన్యంలో కోతల విధిస్తున్నారని, లారీకి 6 క్వింటాళ్ల ధాన్యం కోత విధిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులను మోసం చేస్తున్నారని రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చిలుక పెంటయ్య ఆరోపించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ప్రారంభం రోజున ఒక బస్తాకు 42 కిలోల తూకం వేస్తామని చెప్పి, ప్రస్తుతం 42 కిలోల 300 గ్రాముల ధాన్యం తూకం వేస్తు రైతులను మోసం చేస్తున్నారన్నారు. కేంద్రాల నిర్వహకులు తమ బంధువుల ధాన్యాన్ని మొదట తూకం వేస్తూ క్రమ పద్ధతి పాటిస్తా లేరన్నారు. సంచికి రెండు రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కోతలు విధించకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం నాయకులు పోతరాజు తిరుపతి, లక్కర్సు రాజేశం, కోట తిరుపతి, తోట శ్రీనివాస్, బొల్లు వెంకటి, పోతరాజు మోహిని, నక్క మైపాల్, రైతులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

వేములవాడ, ప్రభాతవార్త.




ఈ నెల 20న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ పిలుపునిచ్చారు. వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు సార్వత్రిక సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి, కార్మికులకు వ్యతిరేకంగా, యాజమానులకు అనుకూలంగా చేస్తుందని అన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ 20న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షుడు వావిలాల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి దుబ్బ లచ్చయ్య, కార్మికులున్నారు.

## పేదల ఆర్థిక భరోసా సిఎంఆర్ఎఫ్ నిధి

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని వీర్నపల్లి గ్రామానికి చెందిన అన్నారం స్రవంతి కి 25000 రూపాయల సిఎంఆర్ ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు,ఏ ఎం సి డైరెక్టర్ పెడతానపెల్లి చందమోళి ఆధ్వర్యంలో అందజేశారు ఇట్టి చెక్కు పంపిణి కార్యక్రమంలో భూత శ్రీనివాస్,జోగుల కాంతయ్య, దేశారాజు కుమార్, ప్రకాష్ నాయక్, ఏ ఎం సి డైరెక్టర్ సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రజాపాలనలో అక్రమ ఇసుక మాఫియాకు అడ్డుకట్ట

## మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్

గంభీరావుపేట, ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రజా పాలనలో అక్రమ ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేసినట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్ అన్నారు. మంగళవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ తొమ్మిది సంవత్సరాల పాలనలో పేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ఇసుక మాఫియాను పెంపొందించి ఒక ముఠాగా ఏర్పాటు చేసి విచ్చలవిడిగా విక్రయించి డబ్బులు సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. వారు చేస్తున్న ఇసుక దోపిడీ దురాగతాన్ని అడ్డుకున్నందుకు నేరెళ్ల యువతను విచక్షణ రహితంగా హింసించి ఎన్నో ప్రలోభాలకు గురి చేశారని గుర్తు చేశారు. అడ్డదారిగా ఇసుకను అమ్ముకున్న ఘనత బిఆర్ఎస్ పార్టీ నాయకులదని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము అందుకు భిన్నంగా సహజ వనరులను కాపాడాలనే ఉద్దేశంతో నిరుపేదలైన ప్రజల అవసరాలకు ఇందిరమ్మ ఇం డ్లకు అతి తక్కువ ధరలో పేదలకు అందు బాటులో ఇసుకను అందిస్తున్నట్లు తెలిపారు. మధ్య వర్తులు, దళారులను ఆశ్రయిం చకుండా పేద లను ఆదుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మండల యూత్ నాయకులు గంగిస్వామి, రాజశేఖర్, సోషల్ మీడియా శంకర్, ఏ ఎం సి డైరెక్టర్లు ఏ ప్రభాకర్, కె బాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పంతం సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు అంజా గౌడ్, మోహన్ నాయక్, రావర్తి బాబు, వంశీ, అజ్మీర భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు నుస్రతుల్లా హుస్సేన్, లక్ష్మి నారాయణ గౌడ్, జంగం రాజులు, అక్కపల్లి బాలయ్య, లక్కం నాంపల్లి, బంగ్లా రాజు గౌడ్, టేకుమల్ల ప్రవీణ్, తాజుద్దీన్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఈదురు గాలులకు రేకుల ఇల్లు ధ్వంసం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:





మండలములో మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు, వర్షం వల్ల రేకుల ఇండ్లు కూలి పోయినట్లు సమాచారం. చిక్కుడువానిపల్లెకు చెందిన చింతమడక శంకరయ్య రేకుల ఇల్లు గాలి వానకు పూర్తిగా ధ్వంసం అయినట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా బాధితుడు శంకరయ్య భార్య కు గాయలైనట్లు సమాచారం. బలమైన ఈదురు గాలులకు విద్యుత్ స్థంభం విరిగి పడింది. నిరుపేద కుటుంబానికి చెందిన శంకరయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వెంటనే బాధితునికి సహాయక చర్యలు చేపట్టి ఆదుకోవాలని వేడుకున్నారు. సాయంత్రం జరిగిన విపత్తుకు అధికారులు ఆలస్యంగా స్పందించారనే విమర్శలు గ్రామస్తుల నుండి వస్తున్నాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పట్టణంలోని విరుపాక్షి గార్డెన్ లో మణిదీప్ స్పందన ల వివాహా రిసెప్షన్ పార్టీ మంగళవారం రాత్రి జరిగింది. ఈ వేడుకలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి వెంట పలువురు నాయకులు, నూతన వధువరుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగ పర్చుకోవాలి

*తరిగొప్పుల, మే 13 ప్రభాతవార్త :*
తరిగొప్పుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో అన్నిరకాల వసతులతో పాటు ఫ్రీ బుక్స్, విజ్ఞాన విహారయాత్రలు, జాతీయ పండుగలు, తెలంగాణ సాంప్రదాయ పండుగలు, మూడు జతల యూనిఫామ్స్, ఐ ఎప్పి సహకారంతో డిజిటల్ క్లాస్ రూమ్లు, ప్రతి విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిలో ప్రత్యేక శ్రద్ధ, వందశాతం ఉత్తీర్ణతతో ప్రభుత్వ పాఠశాల విభాగంలో మండల స్థాయిలో ప్రథమ స్థానం, జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచేలా తర్ఫీదు ఇవ్వడం, విశాలమైన మైదానం, ఉత్తమ విద్య అర్హతలు కలిగిన టీచర్లు విద్యార్థులను సమర్థవంతంగా బోధించడానికి ప్రేరేపించడానికి అవసరమైన విద్య, అనుభవం, నైపుణ్యాలు, వ్యక్తిత్వ లక్షణాలను కలిగి ఉంటాయని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సమ్మర్ క్యాంపు విద్యార్థులలో సృజనాత్మకత, భాషా నైపుణ్యాలు ధ్యానం, కరాటే, గణిత మూలాలు, యోగ, ఇండోర్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొనేందుకు వేసవి శిబిరాలు దోహదం చేస్తాయని, ఒరిగామి కళ అంటే కాగితం మడతపెట్టడం ద్వారా వివిధ రకాల ఆకృతులను తయారు చేసే కళా ప్రక్రియ, ఒరిగామి కళలో, ఒక చతురస్ర కాగితం మడతపెట్టడం ద్వారా అనేకరకాల ఆకృతులు, బొమ్మలు, ఇతర వస్తువులను సృష్టించవచ్చునని, సృజనాత్మకతను పెంపొందించుటకు, శారీరక మానసిక నైపుణ్యాన్ని పెంచుటకు, ఆసక్తిని రేకెత్తించుటకు వినోదాన్ని కలిగించేందుకు ఈ ప్రక్రియ దోహదపడుతుందన్నారు. ఈ శిబిరాన్ని వినియోగించుకుని వ్యక్తిగత నైపుణ్యాలు, క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు లక్ష్యాలను సాధించాలంటే ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఐదేళ్ల నుంచి 18సంవత్సరాల లోపు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెఇపారు.

## వెరిఫికేషన్ వేగంగా జరగాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తుల వెరిఫికేషన్ వేగంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువవికాసం పథకంకు సంబందించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మీద అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కలెక్టరెట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్ని మండలాల స్పెషల్ అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో, హౌసింగ్ పీడీ, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారులు, ఎస్సీ కార్పొరేషన్, ఎల్‌డిఎమ్, అన్ని మండలాల ఎంపీడీవోలు, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియను చేస్తున్న అధికారులతో మంగళవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్లకి సంబందించిన లబ్ధిదారుల వెరిఫికేషన్ మండలాల వారీగా ఎంత మేరకు జరిగిందని క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వెరిఫికేషన్ అయిన వాటిలో ఎన్ని దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేశారని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల వెరిఫికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకంకి సంబందించి కలెక్టర్ మాట్లాడుతూ బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్, ఎస్సి కార్పొరేషన్ ఈడి అధికారులతో సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ వివరాలని అడిగి తెలుసుకున్నారు. యూనిట్‌ల వారీగా ఉన్న లక్ష్యంకి సంబందించి వచ్చిన దరఖాస్తులలో ఎంత మందివి సిబిల్ స్కోర్ చెక్ చేశారు, ఇంకా ఎంత మందివి చేయాలి, సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ పూర్తయిన దరఖాస్తులలో ఎంతమందిని అర్హులుగా గుర్తించ్చారో వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేసి అర్హులకి సంక్షేమ ఫలాలను అందించాలన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

### -జేడిఎ అనురాధ

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త:
రబిలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెంటర్ నిర్వాహకులు సకాలంలో రైతులకు గన్ని బ్యాగులు ఇవ్వాలని అదేవిధంగా వెనువెంటనే కాంటాలు చేపట్టి రైతులకు టక్‌పట్టీలు ఇవ్వాలన్నారు. కాంటాలు అయిన తర్వాత ధాన్యాన్ని సకాలంలో గోడౌన్‌లకు తరళించాలన్నారు. ప్రస్తుతం అనుకోకుండా వర్షాలు, ఈదురు గాలులు వస్తున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయనతో పాటు స్థానిక వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, సిబ్బంది ఉన్నారు.



## కన్నుల పండువగా రథోత్సవం

### పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



శ్రీ నూతన పూరి వేణుగోపాలస్వామి రథోత్సవం మంగళవారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో కన్నుల పండువగా జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని రథోత్సవం పై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. రథోత్సవం పురస్కరించుకొని దారి పొడవున కోలాటాలు ఆడారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళ హారతులు కట్న కానుకలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలో పలు దుకాణాలు వెలిసి జాతర సందడి నెలకొంది. రథోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ నాగపురి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గ్రామస్తులు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు.

## ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:
గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో 2025 26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో ప్రవేశం పొందడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీలత మంగళవారము ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంపీసీ 40, బైపిసి 40, సిఇసి 40, ఎంఇసి 40 సీట్లు ఉన్నట్లు వివరించారు. పదవ తరగతి లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థిని విద్యార్థులు ప్రవేశం పొందడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇట్టి అవకాశాన్ని మండలంలోని ప్రతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రవేశం పొందడానికి చివరి తేది 20052025 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# బ్రతుకుదెరువు కోసం మలేషియా కి వెళ్ళిన వ్యక్తి ఏడాది నుండి తెలియని ఆచూకీ

## ఆచూకీ కనిపెట్టాలని కుటుంబ సభ్యులు జీవన్ రెడ్డికి వినతి

## మలేషియా ఎంబసీకి ఫోన్ వివరాలు కనుక్కొన్న జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో, ప్రభాత వార్త:

బ్రతుకుదెరువు కోసం మలేషియా వెళ్ళి 20 సంవత్సరాలుగా ఉపాధి పొందుతున్న వ్యక్తి కొంత కాలం గా కుటుంబ సభ్యులతో కమ్యూనికేషన్ కోల్పోవటంతో కుటుంబ సభ్యులు మంగళవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసి పరిస్థితిని వివరించారు. జగిత్యాల రూరల్ మండలం హబ్సిపూర్ గ్రామనికి చెందిన కారం నరసయ్య మలేషియాలో గత 20 ఏళ్లుగా పనిచేస్తున్నడని ఎడాదినుంచి కుటుంబ సభ్యుల తో కమ్యూనికేషన్ కోల్పోయాడని వారు తెలిపారు. కనీసం ఫోన్ సంచారం కూడాలేదని తన తో పాటు పనిచేస్తున్న వారి ద్వారా



నర్సయ్య మరణిం చినట్లు పుకార్లు ఉన్నాయని అది నిజమో కాదో తెలియడం లేదని వాపోయారు . నర్సయ్య ఆచూకీ తెలుసుకునే విదంగా సహాయం చేయాలని నర్సయ్య కుటుంబ సభ్యులు భార్య కుమార్తెలు కోరారు . మలేషియా లోని సర్వీస్ నెంబర్ కి ఫోన్ చేసి నర్సయ్య ఆచూకీ తెలుసుకోవడం కోసం ప్రయత్నం చేసిన జీవన్ రెడ్డి పాస్పోర్ట్ ఆధార్ ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ బోర్డు మెంబెర్ మండ భీమ్ రెడ్డికి ఫోన్ చేసి వివరాలు సేకరించాలని తెలిపారు. త్వరలోనే ఆచూకీ తెలుసుకునే ప్రయత్నం చేస్తానని కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు .

# అర్హత గల నాయకులకు పదవులు కట్టబెట్టాలి

## భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ ప్రధాన కార్యదర్శి కైలాస్ సిరసృల్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:




భారతీయ జనతా పార్టీలో అర్హత గల నాయకులకు పదవులను కట్టబెట్టాలని భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ ప్రధాన కార్యదర్శి కైలాస్ సిరస్వాల్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో కైలాస్ మాట్లాడుతూఅర్హత లేని వ్యక్తికి సిరిసిల్ల పట్టణ అధ్యక్ష పదవి అంటగట్టడం చాలా బాధాకరం అన్నారు. భారతీయ జనతా పార్టీ అంటే సాంప్రదాయవాదం, సాంస్కృతిక ,నాగరికత , హిందుత్వం , జాతీయవాదం దేశం, ధర్మం అనే సిద్ధాంతంతో కలిగి ఉన్న పార్టీ అని అన్నారు. భారతీయ జనతా పార్టీకి ముందు భారతీయ జన సంఘ్ గా ఉండేది ఆ తర్వాత 1980 ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీ గా ఆవిర్భావించి , భారతీయ జనతా పార్టీ ఆవిర్భావించడానికి పాటుపడిన మహనీయులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ, అటల్ బిహారీ వాజ్ పాయ్, లిరీ అద్వానీ, సికందర్ భక్త్, మురళీ మనోహర్ జోషి లాంటి ఎంతోమంది మేధావుల త్యాగఫలమే ఈ రోజు మనమంతా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలముగా భారతీయ జనతా పార్టీకి సేవలు అందుతున్నాయన్నారు. ఇలాంటి రాజకీయ పార్టీలో పనిచేయడం ఎంతో గర్వకారణం కానీ కొంతమంది తమ అవసరాలను తీర్చుకోవడానికి పార్టీలో చేరుతున్నారు వారిని గుర్తించకుండా పార్టీ పెద్దలు పార్టీ సిద్ధాంతాలను తుంగల తొక్కి కష్టపడి పార్టీ జెండా పట్టుకొని పార్టీకి కట్టరు కార్యకర్తగా పనిచేస్తున్న కార్యకర్తలను కనుమరుగు చేసి నిన్న కాక మొన్న వచ్చిన వారి డబ్బును చూసి వారికి బాధ్యతలను అప్పగించడం చాలా హేయమైన చర్యగా భావిస్తున్నాను అన్నారు. భారతీయ జనతా పార్టీ అంటే కార్యకర్తల పార్టీ ఇది ఎవరి కుటుంబ పార్టీ కాదు. పార్టీలో కార్యకర్తల కంటే ఎక్కువ నమ్మకం ప్రజల్లో పార్టీ పైన ఉంది భారతీయ జనతా పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తను పార్టీ కచ్చితంగా గుర్తిస్తుందని ఒక గట్టి నమ్మకం కార్యకర్తల్లో , ప్రజల్లో ఇమిడి ఉంది కానీ పార్టీ పెద్దలు ఆ నమ్మకాన్ని నమ్మకద్రోహం చేస్తూ సంవత్సరాల తరబడి పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పార్టీ అభివృద్ధియే ధ్యేయంగా భావించి తమ సొంత అభివృద్ధిని పక్కనపెట్టి పార్టీకి పనిచేసిన కార్యకర్తలను పక్కనపెట్టి పార్టీలో కొత్తగా చేరిన వారికి వారి వ్యక్తిగత చరిత్ర తెలుసుకోకుండా కేవలం డబ్బుల కోసమే పదవులను అంట పెడుతున్నారు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడి ఎన్నికకై ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో జనవరి 5న సిరిసిల్ల పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో 13 మంది నామినేషన్ వెయ్యడం జరిగింది ఎన్నిక బైలా ప్రకారం నామినేషన్ వేసిన వారి వయస్సు 45 సంవత్సరాల లోపు ఉండాలని నిబంధన ఉండడంవల్ల ముగ్గురి నామినేషన్ తిరస్కరించడం జరిగింది అన్నారు. మిగతా కొంత మంది ఎన్నిక నిబంధనల ప్రకారం అర్హత కలిగి ఉన్నారు. అయినా వారిలో ఏ ఒక్కరిని కూడా గుర్తించకుండా నామమాత్రపు నామినేషన్లు స్వీకరించి నియమ నిబంధనలు పెట్టి అసలే నామినేషన్ వెయ్యకుండా, కనీసం క్రియాశీల సభ్యత్వం లేని 49 సంవత్సరాల వయసులో ఉన్న వ్యక్తి పార్టీకి చుట్టంలాగా వచ్చిన అతిథికి పార్టీ పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం చాలా బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎనెగంటి నరేష్, మహేశుని అనిల్, డికొండ మహేందర్, కోడం బాలకిషన్, బొడ్డు సురేష్, దూడం సురేష్, దొంతరవేని మనోజ్ గౌడ్, వాసాల రాజాశేఖర్, లాహోరే విక్రం, భాను, అనిల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు

# ఎర్రగడ్డ తండాలో విద్యుత్ లూజ్ వైర్ల సమస్యలు పరిష్కరించండి

వీర్నపల్లి ప్రభాత వార్త:



విద్యుత్ లూజ్ వైర్లతో మండలంలోని ఎర్రగడ్డ తండా గ్రామంలో పొంచివున్న ప్రమాదం,ఎన్ని మార్లు సెస్ సిబ్బందికి అధికారులకు చెప్పిన గ్రామంలో లూజ్ వైర్ల సమస్యను పరిష్కరించలేదని గ్రామంలో ప్రజాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం రవాణా చేయాలంటే లారీలకు విద్యత్ వైర్లు తాకి ప్రమాదాలు జరుగుతాయని హమాలీలు అంటున్నారు

# సంస్థాగత పదవులకు భారీగా దరఖాస్తులు

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 13

జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు గ్రామ మండల జిల్లా స్థాయిలలో సంస్థాగత పదవులను ఎంపిక చేయడం కొరకు దరఖాస్తులను గత రెండు రోజులుగా స్వీకరిస్తున్నారు కాగా మండల కేంద్రంలో మంగళవారం టి పి సి సి పరిశీలకు రాలు రవళి రెడ్డి,యం యల్ సి పొట్ల నాగేశ్వరరావు,భరత్ రెడ్డి లకు మండల వ్యాప్తంగా మండల పార్టీ అధ్యక్షునిగా మరియు ఆయా గ్రామాల అధ్యక్ష పదవులకై ఆశావహులు భారీగా దరఖాస్తులు చేసుకున్నారు

# సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

నెల్లికుదురు,మే 13, ప్రభాతవార్త

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్‌ను ఏఐటియుసీ జిల్లా కార్యదర్శి రేషన్‌పల్లి నవీన్‌కుమార్ చేతుల మీదుగా స్దాని విశ్రాంతి భవనంలో సిఐటియు,ఏఐటియుసీ,ఐఎఫ్‌టియు నాయకులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్టాడుతూ....ఈ నెల 20జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు బారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసీ, ఐఎఫ్‌టియు నాయకులు ఇసంపెల్లి సైదులు, బాబుగౌడ్, వరిపెల్లి వెంకన్న, ఆలకుంట్ల సాయిలు,లింగన్న,చిర్ర వెంకన్న,చిర్ర లక్ష్మి నర్సమ్మ, చిర్ర సత్యనారాయణ,ఇరుగు నాగన్న,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్టాపన మహోత్సవం

### మూడు రోజులపాటు త్రయాహ్నిక ప్రతిష్ట మహోత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శివాలయం లో ద్వాదశ జ్యోతిర్లింగ సహిత మానసాదేవి,సంతాన నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు ఇ నెల 17 నుండి 19 వ తేది మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు నీలి రాయమల్లు తెలిపారు. 17 వ తేది శనివారం ఉదయం సుప్రభాతసేవ, వేదపారాయణం,యజ్ఞోపవీత ధారణ సాయంత్రం విగ్రహాల యాగశాల ప్రవేశం. 18 వ తేది నిత్యపూజలు మహా మృత్యుంజయ పశుపత హోమం,దేవతా మూర్తుల విగ్రహాలతో గ్రామం లో శోభాయాత్ర. 19 వతేది నిత్యపూజల అనంతరం యంత్రప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట, కళావాహనం,అష్టదిగ్బంధనం,పూర్ణాహుతి హోమం,బలిహరణ, మహదాసీర్వచనం,అవబృతస్నానం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందించనున్నట్లు వారు తెలిపారు. వైదిక కార్యక్రమాలు బ్రహ్మశ్రీ శ్రీ పెల్లి బ్రహ్మచారులు, రేవెల్లి తిరుపతి చార్యులు నిర్వహించనున్నారన్ని కార్యక్రమం లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరా

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా ఖిలా వనపర్తి లో మజ్జిగ పంపిణి

ధర్మారం, ప్రభాతవార్త:



ధర్మారం మండలం లో కిల్ల వనపర్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా ధర్మారం మండలంలోని పిరమిడ్ స్పిచ్చువల్ సొసైటీ పూజ శ్రీ బ్రహ్మర్షి పితామహా పత్రిజి గారి ధ్యాన మండలి ధర్మారం శాఖ ఆధ్వర్యంలో కిలా వనపర్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవ సందర్భంగా భక్తుల కు ఎండ తీవ్రంగా ఉండటం వలన దాహం తీర్చుట కొరకు 1500 లీటర్ల మజ్జిగ ,ధ్యాన కరపత్రము లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి, సీఐ, మరియు స్థానిక ఎస్ఐ, ధర్మారం మాస్టర్స్ గాగిరెడ్డి దిలిశ్వర్ రెడ్డి, రమేష్, బంగారు మాధవ సంగీతా,ఎలగందులఅశోక్,సునీత,మహిపాల్,తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా స్వీపర్లకు చీరలు బహుకరణ.

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వీపర్లుగా పనిచేస్తున్న 25 మంది మహిళలకు ధర్మపురి మండలం జైన ప్రాథమిక వ్యవసాయ



సహకార సంఘం అధ్యక్షుడు సొల్ల నరేష్ 25 చీరలతోపాటు రూ. 5 వేలు నగదును బహుకరించాడు. దేవాలయంలో స్వీపర్లుగా పనిచేస్తున్న మహిళలు చిరు వేతనంతో విధులు నిర్వహిస్తుండగా దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్ సదరు మహిళలకు చిరు సాయమందించాలని నరేష్ ను కోరగా, వెంటనే ఆయన స్పందించి చీరలు, నగదును అందించారు.

# జంక్షన్, క్రాసింగ్‌ల వద్ద సూచిక, భద్రత బోర్డులు కరువు

## మరిమడ్ల సిరిసిల్ల రోడ్డు మార్గంలో వాహనదారులకు ఇబ్బందులు



కొనరావుపేట, ప్రభాతవార్త:
కొనరావుపేట మండలంలోని మరిమడ్ల సిరిస్లి డబుల్ రోడ్డు మార్గంతోపాటు గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాలలో సూచిక, భద్రత బోర్డులు లేకపోవడంతో ఆ మార్గాల గుండా ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలోనే పెద్ద మండలమైన కొనరావుపేటకు ప్రత్యేకత ఉంది. ఈ మండలం నిజామాబాద్ జిల్లాకు అనుకోని ఉంది. మండ లంలోని మరిమడ్ల గ్రామం దాటితే నిజామాబాద్ జిల్లా సరిహద్దు మండలం సిరికొండ ప్రారంభం అవుతుంది. అయితే రాజన్న సిరిసిల్లా జిల్లాకు నిజామాబాద్ జిల్లా నుండి వేములవాడ రాజన్న ఆలయం దర్శనానికి, సిరిసిల్ల నుండి హైద రాబాద్ వెళ్ళడానికి తక్కువ దూరం కావడంతో ఈ రోడ్డు మార్గంలో ఆయా ప్రాంతంలోని వాహనదారులు ఎక్కువగా ప్రయాణిస్తారు. వారికి జంక్షన్ వద్ద ఏ ఊరు వెళ్తున్నది, ఎక్కడ మూల మలుపులు ఉన్నవి, ఎక్కడ వంతెన ఉందని సూచించే నేమ్ ప్లేట్ల బోర్డులు కానీ, సూచిక బోర్డులు, భద్రత బోర్డులు లేవని అంటున్నారు. దీంతోపాటు మండలంలో చాలా గ్రామాల శివారు రోడ్డు మార్గంలో వెళ్లే ఊర్ల పేర్లతో బోర్డులు లేవు. కొనరావుపేట గ్రామం నుండి ఎగ్లాస్ పూర్ గ్రామం వెళ్లే మార్గంలో కంచర్ల గ్రామం వెళ్లే మార్గం వస్తుంది. ధర్మారం నుంచి కనగర్తి, నాగారం గ్రామాలకు వెళ్లే మార్గం, నిజామాబాద్ నుండి మామిడిపల్లి, కనగర్తి వెళ్లే మార్గం, మర్దనపేట గ్రామం నుండి నాగారం వెళ్లే మార్గం, మరిమడ్ల నుంచి నిమ్మపల్లి, వట్టిమల్ల, గర్జనపల్లి, తాటిపల్లి, మానాల వెళ్లే మార్గం, బావుసాయిపేట గ్రామం నుంచి బండపల్లి, మామిడిపల్లి వెళ్లే మార్గం, కొనరావుపేట మర్రిచెట్టు జంక్షన్‌లో నిమ్మపల్లి, మండల కేంద్రానికి వెళ్లే మార్గాల తోపాటు ఇంకా మండలంలో తారు రోడ్డు మార్గంలో జంక్షన్‌లు, క్రాసింగ్‌ల వద్ద సూచిక బోర్డులు, ఇరుకు మార్గాలు, వంతెనలు, మూల మలుపుల వద్ద భద్రత బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు, కొనరావుపేట మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# దళితబంధు లబ్దిదారులకు నిధులు విడుదల చేయండి

**-ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి**

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన దళితబంధు పథకంలో వేల మందికి మొదటి విడుత నిధులు మంజూరు చేసి, రెండోవ విడుతలో ఐదు వేల మంది లబ్దిదారులకు నిధులు చేయకుండా తత్సారం చేస్తుందని, వెంటనే రెండోవ విడుతల నిధులు మంజూరు చేయాలని మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశికరెడ్డి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన దళితబంధు పథకాన్ని ప్రారంభించిన తెలంగాణ తొలి సిఎం కేసిఆర్‌కు దళితులు మన స్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నారన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి దళితబంధు పథకం కింత 18వేల మంది లబ్దిదారులకు 10లక్షల చొప్పున మంజూరు చేసిన నిధులు ఒక దిశగా మార్గదర్శంగా నిలిచాయన్నారు. ఇప్పటి వరకు 13వేల మందికి నిధులు విడుదలై వారు తమ యునిట్లను విజయవంతంగా అమలు చేసుకు న్నారన్నారు. మిగిలిన సుమారు 5వేల మంది లబ్దిదారులకు ఇప్పటికి రెండోవ విడుత నిధులు ఎందుకు మంజూరు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. వారి ఖాతాల్లో నిధులు జమ అయిన ప్పటికి వాటిని ఫ్రీజ్ చేసి ఉంచడం వారి కుటుంబాల ఆర్థిక స్థితిని దెబ్బతీ సాయన్నారు. ఈ నిధుల విడుదలకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిన ఇప్పటికి ఒక్క లబ్దిదారుడికి నిధులు విడుదల కాలేదన్నారు. ప్రభుత్వంపై అదనపు భారం లేకుండా ఇప్పటికే జమ అయిన ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఇల్లందకుంట మాజీ ఎంపిపి పావని వెంకటేష్, మొలుగు దిలీప్, నాగి, శేఖర్‌లతో పాటు పలువురు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసారు.



# గ్రామ అభివృద్ధికై ముందుకొచ్చిన రైతులు..

## పరిశ్రమల ఏర్పాటుకు రైతుల అంగీకారం

రామగిరి ప్రభాతవార్త:
హైదరాబాద్‌లోని సచివాలయంలో రత్నాపూర్ గ్రామానికి సంబం ధించిన రైతులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి రత్నపూర్ గ్రామ అభివృద్ధికి సంబంధించి రాబోతున్న పరిశ్రమలు, పలు విషయాలు చర్చించారు. రత్నాపూర్‌లో నిర్మిస్తున్న ఇండస్ట్రి యల్ కారిడార్ కోక కోలా కంపెని ఈ ప్రాంతంలో నేలకొల్పడం ద్వారా నిరుద్యోగులైన యువతకు తమ స్వగ్రామం మరియు తమ ప్రాంతంలోనే మెరుగైన ఉద్యోగం లభిస్తుందని శ్రీధర్ బాబు రైతులకు, నాయకులకు తెలియజేశారు. భూమి కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి సరియైన నష్టపరిహారం మరియు రత్నాపూర్ ప్రజలకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని హామీ ఇచ్చారు. రత్నాపూర్, రామగిరి మండల మహిళా మాతలకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ప్రముఖ కుట్టు మిషన్ సంస్థ అయిన ఉషా కంపెనీ వారిచే మహిళలకు ట్రైనింగ్ ఏర్పాటు చేయించి రాబోవు రోజులలో ఇక్కడే వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన ఎంవోయూ అయ్యేలా చేయించి మహిళ మాతలకు ఆర్థిక స్వేచ్ఛను కల్పించడంలో ముందుండి ఈ ప్రాంతాన్ని డెవలప్ చేస్తానని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రత్నాపూర్ రైతు సోదరులు స్వచ్ఛందంగా తమ భూమిని అభివృద్ధి కోసం ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు, మాజీ సర్పంచ్ ఎరుకల బాపురావు, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్, మట్ట రాజకుమార్, రైతులు కొండ్రు అంజన్న, కొడాలి సది ,ధర్మముల వెంకటేష్, కండె పోషం, కెక్కర్ల శ్రీనివాస్, దాసరి రామచంద్ర, తొట్ల రాయమల్లు, కండె గట్టయ్య, మన్నాల రవీందర్, మన్నాల రాజు, దాసరి సురేష్, గొర్రె కొమురయ్య, బెజ్జాల లక్ష్మణ్, బెజ్జాల, రాజేష్, అంగూరి నారాయణ, బెజ్జాల సదానందం తదితరులు పాల్గొన్నారు.



# సజావుగా సాగుతున్న ధాన్యం కొనుగోలు

## కొనుగోళ్ళు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

మెట్ పల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ళు సజావుగా సాగుతున్నాయని, నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి, త్వరితగతిన కొనుగోళ్ళు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మెటువల్లి పరిధిలోని ఆరపేట, మల్లాపూర్ మండలంలోని సాతారం, ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ..జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని అన్నారు. అలాగే కొనుగోలు కేంద్రంలలో ధాన్యం కొనుగోలు వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో తార్పలిన్ కవర్లు, ఉండాలని, కొనుగోలు చేసిన ధాన్యం ను వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని, రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంటమెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డీ ఎస్ ఓ జితేందర్ రెడ్డి, డిఎం జితేందర్, మెటుపల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల తహసీల్దార్‌లు శ్రీనివాస్, వీర్ సింగ్, ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



సిరిసిల్ల జిల్లాలో పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తంగళ్ళపల్లి, గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న టి.జి.పాలిసెట్ 2025 ఎంట్రెన్స్ ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల తరగతి గదులన్నింటిని తిరిగి పరీక్ష విధానాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సీ.సీ.టి.వి. కెమెరాలు పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాలీసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా ప్రశాంతంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తంగళ్ళపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపల్ శంకర్ నారాయణ ఆదేశించినారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరునకు మోటర్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కోరగా పంచాయతీ సెక్రటరీకి ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా ప్రిన్సిపల్ కు తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట (ప్రిన్సిపాల్) చీఫ్ సూపర్డెంట్లు శంకర్ నారాయణ, శారద, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.